
# నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదు





# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 21 మే, 2026 | పేజీలు : 08


## జ్యువెలరీ షోరూంలు, హోటళ్లలో పోలీస్ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

**షోరూంలలో మెటల్ డిటెక్టర్లు, ఎమర్జెన్సీ అలారాలు తప్పనిసరి*నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు*: నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హెచ్చరిక**



ప్రజాపక్షం/ కరీంనగర్:నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో భాగంగా బుధవారం కరీంనగర్ నగర పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో పోలీసులు పలు బంగారు ఆభరణాల షోరూంలు, లాడ్జీలు, బస చేసే హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అడిషనల్ డిసిపివెంకటరమణ, ఎసిపిలు వెంకటస్వామి, వేణుగోపాల్, వాసాల సతీష్, ఇన్స్‌పెక్టర్ రాంచందర్ రావుతో పాటు స్థానిక పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ గౌష్ ఆలం హోటళ్ల, జ్యువెలరీ షోరూంల నిర్వాహకులకు పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. జ్యువెలరీ దుకాణాల్లో ఖచ్చితంగా అర్హత గల భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సిపి సూచించారు. షోరూంల ప్రవేశ ద్వారాల వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్ లోపలికి వచ్చే వారిని తనిఖీ చేయడానికి హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్లను ఖచ్చితంగా ఉపయోగించాలని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో అప్రమత్తం చేయడానికి దుకాణాల్లో పలు చోట్ల ఎమర్జెన్సీ అలారమ్స్ అమర్చాలని, వాటిని నొక్కిన వెంటనే పోలీసులకు సమాచారం అందేలా అధునాతన సాంకేతికతను అనుసంధానం చేసుకోవాలన్నారు. హోటళ్లలో రూమ్ లు అద్దెకు ఇచ్చే సమయంలో కస్టమర్ల నుంచి ఖచ్చితంగా ఆధార్ కార్డ్ లేదా ఇతర ప్రభుత్వ గుర్తింపు కార్డులను సేకరించాలి. వారు ఇచ్చే ఫోన్ నంబర్లను క్రాస్ చెక్ (నిజమా కాదా అని సరిచూసుకోవడం) చేసుకోవాలని, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అన్ని వ్యాపార సముదాయాలు, హోటళ్లలో సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని, వాటి విజువల్స్ స్పష్టంగా ఉండేలా బ్యాకప్ సామర్థ్యం సరిగ్గా ఉండాలని స్పష్టం చేశారు. నగరంలో ప్రజల ఆస్తి, ప్రాణ రక్షణకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటారని, వ్యాపార సంస్థల నిర్వాహకులు పోలీసుల నిబంధనలకు లోబడి వ్యాపారాలు నిర్వహించి, నగర భద్రతలో భాగస్వాములు కావాలని సిపి గౌష్ ఆలం పిలుపునిచ్చారు. భద్రతా ప్రమాణాల్లో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## పెద్దపల్లి జిల్లాలో వేగంగా మొక్కజొన్న కొనుగోళ్లు: కలెక్టర్



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోళ్లు అత్యంత పారదర్శకంగా, వేగంగా సాగుతున్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేసేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా కొనుగోలు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు.మే 20, 2026 నాటికి జిల్లాలో మొక్కజొన్న కొనుగోళ్ల తాజా పరిస్థితిని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 23,000 మెట్రిక్ టన్నులమొక్కజొన్నను సేకరించాలని అంచనా వేయగా, ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 10,089 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోళ్లు వి జయవంతంగా పూర్తయ్యాయని, కేవలం ఈరోజు ఒక్కరోజే సుమారు 1,600 మెట్రిక్ టన్నుల మొ క్కజొన్నను రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగిందని ఆయన వివరించారు.మొత్తం అంచనా వేసిన మొక్కజొన్న కొనుగోలు: 23,000 మెట్రిక్ టన్నులు, ఇప్పటివరకు కొనుగోలు చేసిన మొక్కజొన్న: 10,089 మెట్రిక్ టన్నులు, ఈరోజు జరిగిన కొనుగోలు సుమారుగా 1,600 మెట్రిక్ టన్నులు, జిల్లాలో అందుబాటులో ఉన్న మొత్తం నిల్వ సామర్థ్యం 23,000 మెట్రిక్ టన్నులు రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని నిల్వ ఉంచేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ నిల్వ కేంద్రాలు , మార్కెట్ కమిటీలలో తగిన సామర్థ్యం అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి ఎఎంసి, ఓదెల, పోత్కపల్లి, శ్రీరాంపూర్, కూనారం తదితర 9 కొనుగోలు కేంద్రాల పరిధిలో రవాణా వ్యవస్థను మరింత వేగవంతం చేస్తున్నామని, కొనుగోలు కేంద్రాల నుండి గోదాములకు మొక్కజొన్నను తరలించేందుకు ఈరోజు జిల్లా వ్యాప్తంగా మొత్తం 91 ట్రాక్టర్లు, 19 లారీలు/డీసీఎంలు (మొత్తం 110 రవాణా వాహనాలు) నిరంతరం సేవలందిస్తున్నాయని తెలిపారు.రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు పడకుండా తాగునీరు, నీడ సదుపాయాలు కల్పించాలని, రవాణాలో ఎలాంటి ఆలస్యం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించిన కొనుగోలు కేంద్రాల ద్వారానే తమ పంటను విక్రయించి మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జగిత్యాల పట్టణాభివృద్ధికి కృషి





ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ /రాయికల్:జగిత్యాల పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని 42వ వార్డులో రూ. 48 లక్షలతో చేపట్టిన బీటీ రోడ్డు పనులను బుధవారం ఎమ్మెల్యే పరిశీలించి మాట్లాడారు. నాణ్యతతో పనులు చేయాలని, త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 62 కోట్ల తో జగిత్యాల లో అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయని పార్కు సంధి దుకాణ దారులు చెత్తను ఇష్టారీతిన పడేయవద్దన్నారు.నూతన బి టి రోడ్డు పక్కన వర్షం నీరు పోయే విధంగా ధోనీ మాదిరిగా ఏర్పాటు చేయాలని,అప్పుడే బీటీ రోడ్డు చెడిపోకుండా ఉంటుందన్నారు.జగిత్యాల పట్టణంలో ట్రేడ్ అనుమతులు ఇచ్చి రెవెన్యూ పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.పట్టణం లో నాణ్యతతో పనులు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ సత్య ప్రణవ్ కౌన్సిలర్ నాగరాజు,బొలుసాని శ్రీనివాస్,de ఆనంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,నాయకులు సమీండ్ల శ్రీనివాస్,దాసరి ప్రవీణ్ ,పో తునుక మహేష్,రాజు,కప్పల శ్రీకాంత్, ఈశ్వర్, ae అని ల్,నాయకులు తదితరులు పాల్గొన్నారు .

### అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన

రాయికల్ పట్టణంలో అమృత్ 2.0 కార్యక్రమంలో భాగంగా 15 కోట్ల 20 లక్షలతో మంచి నీటి సరఫరా పనులకు,3 కోట్ల14 లక్షలతో రాయికల్ పెద్ద చెరువు పునరుద్ధరణ పనులకు జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయికల్ పట్టణ ప్రజల తాగునీటి ఇబ్బందులు తొలగించడానికి నీటి సరఫరా పైప్ లైన్ మరియు ట్యాంక్ నిర్మాణం చేపడుతున్నామని ప్రజల డబ్బు ప్రజలకు అవసరమైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడమే నిజమైన ప్రజాప్రతినిధుల పని అని అన్నారు.16 లక్షల లీటర్ల ట్యాంకు నిర్మాణంతో రాయికల్ పట్టణ దాదాపు 20 వేల మంది ప్రజల తాగునీటి ఇబ్బంది తీరుతుందని పేర్కొన్నారు. గతంలో తొంబర్రావు పెట్ వద్ద తూము పెట్టడం వల్ల రాయికల్ చర్ల కొండాపూర్ నుండి బోర్నపల్లి వరకు వేసవిలో నీటి కరువు తీర్చడం జరిగింది.చెక్ డ్యామ్ లు నిర్మించడం జరిగింది .పట్టణంలో నీటి పైపు లైన్ వేసినప్పుడు అనేక సమస్యలు తలెత్తుతాయి అని వాటి పరిష్కారానికి అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని అన్నారు.రాయికల్ పట్టణ అభివృద్ధి కి కృషి చేస్తా అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి ,ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,కమిషనర్ మనోహర్ గౌడ్, ఎంపిడిఒ చిరంజీవి ఎమ్మార్వో నాగార్జున మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు, మాజీ వైస్ చైర్మన్ రమాదేవి అమృతరావు,కౌన్సిలర్లు పల్లికొండ గంగాధర్ ,మచ్చ లక్ష్మి (శేఖర్) ,రాకేష్ నాయక్, లతికఅనిల్ ,శ్రీధర్, చిన్న ధర్మపురి, మానస భూమేష్, నాగరాజు,నాయకులు కోల శ్రీనివాస్ రవీందర్ రావు పడిగేల రవీందర్ రెడ్డి మహేంద్ర బాబు జక్కుల స్వామి భీమయ్య శివ బొద్దుల పట్టణ మండల నాయకులు,సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయంతో తీవ్ర ఇబ్బందులు

**ప్రజాపక్షం/రామగిరి:**రామగిరి మండలంలో తరచూ విద్యుత్ అంతరాయాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయంలో గంటల తరబడి కరెంటు పోతున్నా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో కూడా సరైన సమాచారం ఇవ్వకపోవడంతో చిన్నపిల్లలు, వృద్ధులు,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండుతున్న ఎండల్లో విద్యుత్ లేక ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు.విద్యుత్ సమస్యలపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడం బాధాకరం. వెంటనే విద్యుత్ సరఫరాను స్థిరీకరించి, ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ప్రజల తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.బిజెపి జిల్లా మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు మొలుమురి శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు తీగల. శ్రీధర్, తిరుపతి,వరం కుషా,శ్రీనివాస చారి, దొంతులసురేష్,గుండం రవీందర్ ఉన్నారు.

## ముమ్మరంగా పెన్షన్ల వెరిఫికేషన్



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి రాజేందర్ ఆధ్వర్యంలో  పెన్షన్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామంలోని వృద్ధాప్య, వితంతు,దివ్యాంగుల పింఛన్ల అర్హతలను కార్యదర్శి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చూసేందుకే ఈ వెరిఫికేషన్ చేపట్టినట్లు తెలిపారు.మరణించిన వారి,గ్రామం వదిలి వెళ్లిన వారి వివరాలు సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్,వార్డు సభ్యులు,పంచాయతీసిబ్బం దితోపాటుగ్రామస్థులుపాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, రైతులు నేడు గురువారం ఉదయం 9 గంటలకు ముత్తారం మండల కేంద్రంలోని రైతువేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే వినూత్న కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి అనుష ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశానికి ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్తలు విచ్చేసి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని  తెలిపారు.ప్రజాప్రతినిధులు, రైతులు అధిక సం ఖ్యలోపాల్గొనివిజయవంతంచేయాలని కోరారు.

# తరగతి గదులకు అతీతంగా విద్యాభ్యాసం

**ప్రజాపక్షం/కరీంనగర్:**ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సమగ్ర అభివృద్దే ధ్యేయంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో కరీంనగర్ జిల్లాలో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. మే 15 నుండి ప్రా రంభమై 15 రోజుల పాటు ప్రభుత్వ, జెడ్పీ, కేజీబీవీ, టీజీఎంఎస్ పాఠశాలల విద్యార్థుల కోసం నిర్వహిస్తున్నారు. మొత్తం 11 ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉచితంగా ఈ క్యాంపులను నిర్వహిస్తున్నాయి. ఇం దులో 11 కంటే ఎక్కువ కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు విద్యా ప్రగతి, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సృజనాత్మకత, శారీరక దృఢత్వం మరియు వ్యక్తిత్వ వికాసానికి అ వకాశాలు కల్పిస్తున్నారు. విద్యా శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ క్యాంపులు విద్యార్థులకు తరగతి గదులకు అతీతంగా సార్థకమైన అభ్యాస అనుభవాలను అందిస్తూ సహ పాఠ్య కార్యక్రమాలపై ఆసక్తి పెంపొందించేందుకు దోహదపడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల ను ంచి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటూ ఈ కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తోంది. పారమిత హెరిటేజ్ , పద్మనగర్, పాఠశాలలో ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహిస్తున్నారు. జిలా అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి, సమగ్ర శిక్ష ఎక్స్–ఆఫిషియో జిల్లా ప్రాజెక్టు అధికారి అ శ్విని తానాజీ వాకడే ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ స మ్మర్ క్యాంపులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సృజనాత్మక ,నైపుణ్యాధారిత అభ్యాస కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నాయని తెలిపారు. “తరగతి గదులకు అతీతంగా జరిగే విద్యాభ్యాసం విద్యార్థులను భవిష్యత్‌కు సిద్ధం చే స్తుంది. ఈ సమ్మర్ క్యాంపులు కేవలం కమ్యూనికేషన్ నైపుణ్యాలను మాత్రమే కాదు, విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు కూడా ఉపయోగపడుతున్నాయి,” అని  పేర్కొన్నారు.

## గ్రామాల్లోకి అనుమానాస్పద వ్యక్తులను రానీయొద్దు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :**పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలో పాత మొబైల్ ఫోన్లకు బదులుగా ప్లాస్టిక్ వస్తువులు ఇస్తూ తిరుగుతున్న వ్యక్తులను గ్రామస్తుల సహకారంతో పట్టుకుని పోలీసులకు అప్పగించిన సర్పంచ్ వేల్పుల రమేష్‌ను పోలీసులు అభినందించారు.గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ పాత మొబైల్స్ తీసుకుని బదులుగా ప్లాస్టిక్ సామగ్రి ఇస్తున్న వారిపై అనుమానం రావడంతో సర్పంచ్ వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఏఎస్ఐ తిరుపతి సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని వారిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.పాత మొబైల్స్ సేకరణ పేరుతో పెద్దమోసాలు జరుగుతున్నాయని పోలీసులు ప్రజలను హెచ్చరించారు.పాత మొబైల్స్‌లో వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు, ఫోటోలు వంటి ముఖ్యమైన డేటా ఉండే అవకాశం ఉందని తెలిపారు. అలాంటి మొబైల్స్‌ను దుర్వినియోగం చేసి నేరాలకు ఉపయోగించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.గ్రామాల్లో చోరీలు, సైబర్ నేరాలు వంటి ఘటనలు జరిగే అవకాశాలు ఉన్నందున ఇలాంటి వ్యక్తులను నమ్మవద్దని సూచించారు. అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులను కోరారు.గ్రామ భద్రత కోసం ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని,తెలియని వ్యక్తులకు పాత మొబైల్స్ ఇవ్వకూడదని పోలీసులు సూచించారు. పోలీసులకు సమాచారం అందించిన సర్పంచ్ వేల్పుల రమేష్‌ను పోలీస్ శాఖ తరపున అభినందించారు.



## పింఛన్ పొందుతున్న వారు నిర్ధారణ సర్వేకు సహరించాలి

**ప్రజాపక్షం/సారంగాపూర్:** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నెల నెల పింఛన్ పొందుతున్న లబ్దిదారులందరూ నిర్ధారణ సర్వేకు సహకరించాలని స్థానిక సర్పంచ్ శ్రీమతి చేకూట అరుణ శేఖర్ కోరారు. గ్రామ పంచాయతీ పరిధిలో మంజూరి కాబడి నెల నెల వారి యొక్క బ్యాంకు ఖాతాలో పింఛన్ డబ్బులు పొందుతున్నటువంటి వివిధ రకాలైన వృద్ధాప్య వితంతు, చేనేత, బీడి కార్మికులు, వికలాంగులు ఇతర పింఛన్ పొందుతున్న ప్రతి ఒక్కరు కూడా గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి నిర్వహిస్తున్నటువంటి సర్వేకు వారి యొక్క ఆధార్ కార్డు తీసుకువచ్చి పంచాయతీ కార్యదర్శి ద్వారా ఆన్‌లైన్‌లో ముఖ గుర్తింపు ద్వారా వేలిముద్రను నమోదు చేయడం ద్వారా వారి యొక్క సర్వే పూర్తికాబడుతుందని కావున



గ్రామంలో పింఛన్ పొందుతున్న లబ్దిదారులు అందరూ వెంటనే పంచాయతీ కార్యదర్శిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రేమలత, గ్రామ పంచాయితీ సిబ్బంది శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మేకప్ లేకపోతే గుర్తుపట్టరు.. పౌడర్ పూస్తేనే ఉపాధిపనిలోకి!

**ప్రజాపక్షం/ముత్తారం:**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో ఒక విచిత్రమైన, ఆసక్తికరమైన సంఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.సాధారణంగా నాటకరంగ కళాకారులు స్టేజీపై మాత్రమే మేకప్‌తో కనిపిస్తారు.కానీ పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రానికి చెందిన కాల్వ రాజిరెడ్డి (సీత రాజిరెడ్డి) అనే వృద్ధ కార్మికుడు మాత్రం ప్రతిరోజూ ఉపాధి హామీ పనులకు వెళ్లే ముందు ముఖానికి తెల్లని పౌడర్ పూసుకుంటే కానీ గుర్తుపట్టని పరిస్థితి ఏర్పడింది.కళాకారుడి ప్రత్యేక శైలిగతంలో రామాయణ నాటకాల్లో తనదైన శైలిలో రోజుకో రకమైన మేకప్‌తో సీత పాత్ర, రాముని పాత్ర. బహుశా ఆ కళాభిమానమో ఏమో కానీ,ఆయన ప్రతిరోజూ ఉపాధి హామీ పనికి వెళ్లే ముందు ముఖానికి తెల్లని పౌడర్ పూసుకుని,నుదిటిపై ఎర్రటి పెద్ద బొట్టు పెట్టుకుని సైట్‌కు హాజరవుతున్నారు.అలా వస్తేనే తోటి వారు ఆయనను గుర్తుపడుతుండటం విశేషం..

## చెరువు పూడికతీత పనులను పరిశీలించిన ఎంపిడిఒ

**ప్రజాపక్షం/వీర్నపల్లి:**మండల కేంద్రంలోని వన్‌పల్లి గ్రామం రామలక్ష్మ ణ చెరువు పూడికతీత పనులను స్థానిక ఎంపీడీఓ బుధవారం పరిశీలించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువ ఉందని ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీలేఖ ను గ్రామ సర్పంచ్ తడగొండ సాయిలు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న కూలీలకు సర్పంచ్, పాలకవర్గ సభ్యులతో కలిసి మజ్జిగ ప్యాకెట్లు, చల్లని నీరు, తలపాగగా వాడుకోవడానికి టవళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎపిఒ శ్రీహరి, టెక్నికల్ అసిస్టెంట్ వనిత, గ్రామ ఉపసర్పంచ్ తిరుపతి, ఎఫ్ఎ మనోజ్, కారోబార్ శేఖర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో మహిళా రైతు మృతి

**ప్రజాపక్షం/కోనరావుపేట / వేములవాడ:** కోనరావుపేట మండలంలోని వట్టిమల్ల గ్రామంలో బుధవారం విషాదం చోటుచేసుకుంది. వడదెబ్బకు గురై ఎర్ర గడ్డం లచ్చవ్వ (55) అనే మహిళా రైతు మృతి చెందింది. భర్త లచ్చిరెడ్డి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. లచ్చవ్వ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రానికి వెళ్లి వచ్చారు. ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో ఇంటికి చేరుకున్న వెంటనే ఆమె అస్వస్థతకు గురయ్యారు. వడదెబ్బ కారణంగానే ఆమె మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. మృతురాలికి నలుగురు కుమార్తెలు ఉన్నారు. లచ్చవ్వ అకాల మరణంతో ఆ కుటుంబంలో తీరని విషాదం అలుముకుంది.

## రాష్ట్ర ప్రభుత్వ విప్‌ను కలిసిన నూతన ఆర్‌డిఒ

**ప్రజా పక్షం/ వేములవాడ:** వేములవాడ ఆర్డీవో గా బదిలీపై వచ్చిన కె.ఎస్. బి కుమారి బుధవారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# నీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలి

**ప్రజాపక్షం/కరీంనగర్:**నగర వ్యాప్తంగా త్రాగు నీటి సరఫరా పై ప్రతి రోజు సప్లై ప్రకారం తనిఖీ రిపోర్ట్....ఆక్షన్ ప్లాన్ వివరాలను అందించాలని ఇంజనీరింగ్ అధికారులను కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ మంచి నీటి సరఫరా లో భాగంగా బుధవారం రోజు నగరంలోని హై లెవల్ పరిదిలోని పలు డివిజన్లలో పర్యటించారు. త్రాగు నీటి సరఫరా తీరును అకస్మికంగా తనిఖీ చేశారు. పలు నివాస గృహాలను అధికారులతో కలిసి సందర్శించి... నీటి సరఫరా ఓత్తిడిని స్వయంగా పరిశీలించారు. పలు నివాస గృహాల యజమానులను నీటి సరఫరా సమయం ప్రకారం సరఫరా అవుతుందా...? లేదా...?, నీటి సరఫరా లో ప్రెషర్ ఎలా వస్తుందనే విషయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. హైలెవల్ నీటి సరఫరా అవుతున్న పలు డివిజన్లలో క్షేత్ర స్థాయిలో పర్యటించి.... లీకేజీలు తనిఖీ చేశారు. వేసవి కాలం నీటి సరఫరా లో ఇబ్బందులు తలెత్తకుండా తీసోకవల్సిన జాగ్రత్త చర్యల పై పలు సూచనలు చేస్తూ... సమ్మర్ ఆక్షన్ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసే దిశగా... ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.  ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో వేసవి కాలంలో తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. లో లెవల్, హై లెవల్ పరిదిలో ఎక్కడ త్రాగు నీటి సమస్య రాకుండా వేసవి సమ్మర్ ఆక్షన్ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. నగర వ్యాప్తంగా డివిజన్ల వారిగా డిఇ, ఎఇ అధికారులు, పిట్టర్, లైన్ మెన్ సిబ్బంది మంచి నీటి సరఫరాను పర్యవేక్షించాలన్నారు. నీటి సరఫరా సమయంలో ఫీల్డ్ లెవల్ లో తిరుగుతూ.... నీటి సరఫరా పైపులను తనిఖీ చేస్తూ... పైపులైన్, వాల్స్ లీకేజీలను గుర్తించాలన్నారు. గుర్తించిన లీకేజీలను యుద్ధ ప్రాతిపదికన ఎప్పటికప్పుడు అరికట్టాలని ఆదేశించారు. లీకేజీలు,లో ప్రెషర్ విషయంలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులకు స్పందించి... వాటిని వెనువెంటనే పరిష్కరించేలా చర్యలు తీసోకవాలన్నారు. ఎఇ, డిఇలు నీటి స ర ఫరా పర్యవేక్షణకు సంబంధించిన తనిఖీ రిపోర్ట్, ప్రణాళిక వివరాలను ప్రతి రోజు అందించాలని ఆదేశించారు. నగర వ్యాప్తంగా రిజర్వాయర్ వారిగా సమయం ప్రకారం నీటి సరఫరా చేయాలని... ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసోకవాలన్నారు. నీటి సరఫరా లో లీకేజీలను అరికట్టి వాల్స్ రిపేర్ మరమ్మతు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఎండ తీవ్రత పెరిగే కొద్దీ డిమాండ్‌కు అనుగుణంగా నీటి సరఫరా వ్యవస్థను సిద్ధం చేసోకవాలని సూచించారు. వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా నగరంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముందస్తుగా రూపొందించిన సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వేసవి కాలంలో అధికంగా త్రాగు నీటి అవసరాలు అధికంగా ఉంటాయి కాబట్టి ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి డివిజన్‌కు షెడ్యూల్ ప్రకారం, నిర్దేశిత సమయం ప్రకారం తాగునీరు అందించాలన్నారు.  ఈ కార్యక్రమంలో డిఇ వెంకటేశ్వర్లు, ఎఇసతీష్, నీటి సరఫరా సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని సామాజిక సేవలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపార్లమెంట్ యాక్ట్ ద్వారా ఏర్పాటు చేయబడిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు,రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మార్గదర్శనంలో, రాష్ట్ర చైర్మన్ దాన కిషోర్ నాయకత్వంలో బహుముఖ సేవలందిస్తున్న అతి పెద్ద సంస్థ అని కలెక్టర్ పేర్కొన్నారు. మే15 నుండి జూన్ 15, 2026 వరకు ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించబడుతుందని, రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ప్రకృతి విపత్తుల సమయంలో సహాయం, ఉచిత స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు, క్యాన్సర్, సికిల్ సెల్, తలసేమియా రోగులకు ఉచిత రక్తాన్ని అందించడం,



సీనియర్ సిటిజన్స్ హోమ్స్, అనాథ శరణాలయాలు, ఉచిత ప్రసూతి వైద్యశాలల నిర్వహణ వంటి ఎన్నో అద్భుతమైన సామాజిక సేవలు అందుతున్నాయని కలెక్టర్ వివరించారు.అనంతరం పెద్దపల్లి మండలం కొత్తపల్లికి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కనుకుంట్ల సదానందం కు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వాన్ని జిల్లా కలెక్టర్ అందించారు.18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి భారతీయ పౌరుడు ఈ సంస్థలో సభ్యుడిగా చేరుటకు అర్హుడని, ఆసక్తి గలవారు ఆన్‌లైన్ ద్వారా జీవిత / వైస్ ప్యాట్రన్ / ప్యాట్రన్ సభ్యునిగా చేరవచ్చని సూచించారు. సభ్యత్వ నమోదు కొరకు పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఐడి ప్రూఫ్ నిమిత్తం ఆధార్ కార్డు / ఓటర్ ఐడి కార్డ్ / పాన్ కార్డ్ అవసరమవుతాయని తెలిపారు.సభ్యులుగా చేరదలచిన వారు అధికారిక వెబ్సైట్ https://redcross.cgg.gov.in/ ద్వారా గానీ, లేదా గూగుల్ ప్లే స్టోర్ నుండి Telangana Red Cross మొబైల్ యాప్ డౌన్లోడ్ చేసుకుని గానీ నమోదు చేసుకోవచ్చని, జిల్లాలో ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు నోడల్ ఆఫీసర్లుగా జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ / డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ / ప్రాజెక్ట్ డైరెక్టర్ గ్రామీణ అభివృద్ధి అధికారిని నియమించామని, వారి కార్యాలయాల్లో ప్రత్యేకంగా డాటా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా అడిషనల్ కలెక్టర్, రెడ్ క్రాస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రెగ్యులర్ గా సమీక్షిస్తారని కలెక్టర్ స్పష్టం చేశారు.అనంతరం జిల్లా యువజన క్రీడా శాఖ కార్యాలయంలో టూరిజం గైడ్ పోస్టర్ ను జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి రంగారెడ్డి, ఉపాధి కల్పనాధికారి ,రాజశేఖర్, సహాయ కార్మిక అధికారి మహమ్మద్ రఫీ,తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ యాప్‌పై అవగాహన



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం మండల వ్యవసాయ అధికారి ఆకు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో యూరియా బుకింగ్ యాప్‌పై ఎరువుల డీలర్లు, వాలంటీర్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాప్ ద్వారా యూరియా బుకింగ్, ఎరువుల సరఫరా, స్టాక్ వివరాలు, సమయానుకూల పంపిణీపై వివరించారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న వరి రకాల విత్తనాల విక్రయాలను ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారి సూచించారు.విత్తనాలు,ఎరువులు,పురుగుమందుల విక్రయంలో తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని, నకిలీ లేదా నాణ్యతలేని ఉత్పత్తుల విక్రయంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు యాప్ వినియోగంపై సరైన అవగాహన కల్పించాలని డీలర్లు, వాలంటీర్లకు రాజ్ కుమార్ సూచించారు.ఈ కార్యక్రమంలో డీలర్లు పాల్గొన్నారు.

# పెన్షన్ లబ్ధిదారులు ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలి

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులు ఆధార్ అప్డేట్ ఉచితంగా చేస్తున్నారని ప్రభుత్వ పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులు తమ ఆధార్ వివరాలను తప్పనిసరిగా అప్‌డేట్ చేసుకోవాలని సర్పంచ్ బద్దం గోపి, ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్,పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ కోరారు. ఆధార్ అప్‌డేట్ ద్వారా పెన్షన్ పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని గ్రామ ప్రజలకు వారు సూచించారు. ఆధార్ అప్డేట్ జూన్ 10 లోపు వరకు కొనసాగుతుందని ఈ అవకాశాన్ని పెన్షన్ దారులు సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ కోరారు.ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ రుక్మాజి ఉన్నారు.

# సేంద్రియ సాగు పై దృష్టి సారించాలి

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** రైతులు రసాయనికఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయంపై ప్రధానంగా దృష్టి సారించాలని లేదంటే మితిమీరి వాడుతున్న రసాయన పదార్థాల వల్ల భూమి నిస్సారమయ్యే ప్రమాదం ఉందని శాస్త్రవేత్త కోలి భవ్య ,రైతులకు సూచించారు .జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోని రాఘవపట్నం గ్రామంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ తెల్లంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రైతులకు సేంద్రియ వ్యవసాయం ,పంటల యాజమాన్యం ,నేల ఆరోగ్య పరిరక్షణ ఎరువుల సమతుల వినియోగంపై అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా శాస్త్రవేత్త కోలి భవ్య మాట్లాడుతూ సాగులో అధిక దిగుబడును సాధించాలంటే రైతులు సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.ముఖ్యంగా యూరియాను విపరీతంగా వాడటం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతింటుందని భూమి ఆరోగ్యం కాపాడటంతో పాటు నాణ్యమైన విష రహిత ఆహార ఉత్పత్తుల కోసం రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లాలని సూచించారు.అనంతరం టీచింగ్ అసోసియేట్ అష్ఫాక్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం సిఫారసు చేసిన విత్తన రకాలను ,పోషకాల నిర్వహణ పద్ధతులను పాటించాలని కోరారు.రైతులు కేవలం ఒకే రకమైన పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్వీకరణ ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చని వివరించారు .ప్రభుత్వ వ్యవసాయ పథకాల గురించి రైతులకు ఏ ఈ ఓ కరుణాకర్ వివరించారు.గ్రామ సర్పంచ్ భవాని అరవింద్ గౌడ్ మాట్లాడుతూ ,రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించి ఆధునిక సాగు పద్ధతులను అవలంబించాలని రైతులు పంటల సాగులో ఎదురయ్యే సమస్యలను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకువెళ్లి అనుమానాలను నివృతి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త భవ్య ,టీచింగ్ అసోసియేట్ అష్ఫాక్,ఏ ఈ ఓ కరుణాకర్ ,సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్ ,వార్డు సభ్యుడు తిరుపతి,గ్రామ రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా మెడికల్ షాప్ బంద్ కార్యక్రమం

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ (ఎఐసిఒడి) పిలుపు మేరకు, టిటిసిడి రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్ సారథ్యంలో,జగిత్యాల జిల్లా మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఒకరోజు దేశవ్యాప్త మెడికల్ షాప్ బంద్ కార్యక్రమం మెట్‌పల్లిలో విజయవంతంగా కొనసాగింది.ఈ బంద్ కార్యక్రమానికి సహకరించిన కెమిస్ట్ సోదరులందరికీ, వినియోగదారులకు సంఘం నాయకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు గా జంగి సుదర్శన్, ప్రధాన కార్యదర్శి బండారి విజయకృష్ణ, కోశాధికారి చిలివేరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.అలాగే పలువురు కెమిస్ట్ సోదరులు బంద్ కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

# ఫిర్యాదుపై డిఎల్‌పిఒ విచారణ

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** వేంపల్లి గ్రామ పంచాయతీలో నిధులు దుర్వినియోగం అయ్యాయని గ్రామానికి చెందిన గుగ్లవత్ శ్రీనివాస్ ప్రజావాణిలో కలెక్టరుకు ఫిర్యాదు చేశాడు. కాగా ఉన్నత స్థాయి ఆదేశాల మేరకు మెట్పల్లి డివిల్‌పిఒ సుదర్శన్ మండల పంచాయతీరాజ్ అధికారితో కలిసి బుధవారం విచారణ చేపట్టారు. కాగా వాంగ్మూలాలు సేకరించి ఉన్నత స్థాయి అధికారులు ఆదేశాలతో రికార్డులను క్షుణంగా తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. ఇక్కడ గ్రామ సర్పంచ్ గుగ్లవత్ రాజేందర్, ఉప సర్పంచ్ రొడ్డ హారిక రాజు పంచాయతీ కార్యదర్శి రంజిత్ పాలకవర్గ సభ్యులు తదితరులున్నారు.

# ఇమ్యునైజేషన్ సేవలను పరిశీలించిన డాక్టర్ నరేంద్ర

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు వర్ష కొండ హెల్త్ సబ్ సెంటర్ ను జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ నరేంద్ర బుధవారం ఇమ్యునైజేషన్ సేవలనుపరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లలందరికీ 100 శాతం వ్యాక్సిన్లు అందించడంతో పాటు 14 ఏళ్ల బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించాలని డాక్టర్ నరేంద్ర సూచించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వనజతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పాతికేళ్లుగా నిర్మాణం... అర్ధాంతరం

## వేయి కళ్ళతో ఎదురుచూస్తున్న మైనారిటీలు

## పట్టించుకోని నాయకులు,అధికారులు

**ప్రజాపక్షం /కోరుట్ల :** కోరుట్ల నియోజకవర్గంలోని ముస్లిం షాదీఖానా నిర్మాణం కలగానే మిగిలిపోతుంది. పాతికేళ్లుగా ఇక్కడి మైనార్టీ ప్రజలు ఎదురుచూస్తున్నప్పటికీ పాలకుల నిర్లక్ష్యమా,అధికారుల నిర్లక్ష్యమా నిర్మాణ పనులు చేస్తూనే ఉన్నారు.అక్షరాల 70 లక్షలు వెచ్చించిన నిర్మాణం పూర్తి కాలేదు.ప్రజా ప్రతినిధులు కనబరుస్తున్న అలసత్వం వారి పట్టింపు లేని తనానికి నిదర్శనంగా కనిపిస్తుంది.ఈ షాదీ ఖానా నిర్మాణం త్వరగా పూర్తయితే పేద మధ్యతరగతి ముస్లిం మైనార్టీలకు ఉపయోగకరంగా ఉంటుందని భావించినప్పటికీ మైనార్టీ ప్రజలకు నిరాశే ఎదురవుతుంది.దివంగత నేత అభివృద్ధి ప్రదాత జువ్వాడి రత్నాకర్ రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయాంలోనే దీనికి పునాది వేయడం జరిగింది. అప్పుడు సుమారు పది లక్షల రూపాయలు వెచ్చించి నిర్మాణాలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రులు ఈటల రాజేందర్, స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, టియుఎఫ్ఐడిసి నిధుల నుండి 25 లక్షల రూపాయలు వెచ్చించి నిర్మాణ పనులు చేయడం జరిగింది.తర్వాత దానిని ప్రారంభించి వదిలేశారు. ఆ తర్వాత మున్సిపల్ కార్యాలయం నుండిఎస్‌బిఎమ్ ద్వారా మూత్రశాలల నిర్మాణం కొరకు 10 లక్షల రూపాయలు మంజూరు చేసి పనులు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జువ్వాడి నరసింగ రావు కాంగ్రెస్ హయాంలో ఎస్‌డిఎఫ్



నిధుల నుండి 38 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది. పనులు నిర్మాణంలో కలవు.

**పాతికేళ్లుగా నిర్మాణం జరుగుతూనే ఉంది :** కోరుట్ల పట్టణంలో 70 లక్షల ప్రజాధనం మంజూరు అయినప్పటికీ షాదీఖానా కోరుట్ల పట్టణంలో నివసించే పేద ,మధ్యతరగతి ముస్లిం కుటుంబాలు వివాహాలు, మతపరమైన కార్యక్రమాలు, శుభకార్యాలు నిర్వహించుకునేందుకు నిధులు వస్తున్నాయి. నిర్మాణం మాత్రం అక్కడే ఉండిపోయింది. ఈ నిర్మాణ పనులు ముస్లిం మైనార్టీ ప్రజల ఎన్నో ఏళ్ల కళ, కల కలగానే మిగిలిపోతుందా.. నిర్మాణం పూర్తవుతుందా.. కోరుట్ల పట్టణంలో అత్యధిక సంఖ్యలో ముస్లింలు ఉన్నారు. ఇందులో ఎక్కువగా పేద కుటుంబాలు ఉన్నాయి.ఈ ముస్లిం షాదీ ఖానా నిరుపేద కుటుంబాలకు ఎంతో ప్రయోజనం కలగనుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతీ ఎన్నికల్లో వారిని ఆకట్టుకోవడానికి షాదిఖాన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తామని నేతలు హామీ ఇస్తున్నారు.గెలిచిన అనంతరం నిధులు వస్తున్నాయి. కానీ నిర్మాణంలో మార్పు రావడం లేదు. ఈ ఒక్క ముస్లిం షాది ఖానాకు అనేకసార్లు శంకుస్థాపనలు చేసి కొబ్బరికాయలు కొట్టి నిర్మాణ పనులు చేపట్టిన అవి అర్ధాంతరంగానే నిలిచిపోవడం. ముస్లిం మైనారిటీల నుండి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వీటిపై ఉన్నత అధికారులు విచారణ చేపట్టి ఇందులో అవినీతి చేస్తున్న కాంట్రాక్టర్లపై రాజకీయ నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరుట్ల ముస్లిం మైనారిటీ ప్రజలు కోరుతున్నారు.

# కొండగట్టు అంజన్న ముడుపుల ఆదాయం రూ.2.93 లక్షలు

**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయ స్వామీ ఆలయం లో ఈ నెల 10 నుండి13వరకు జరిగిన పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా దీక్షా స్వాములు ఆలయం లో కట్టిన ముడుపులు బుధవారం విప్పి లెక్కించగా 2లక్షల,93 వేల,972 రూపాయల ఆదాయం చేకురినట్లు ఈవో అంజనరెడ్డి పత్రిక ప్రకటనలో తెలిపారు.అలాగే ఆలయంలో పనికి రాని అల్యూమినియం,ఇనుప సామాగ్రి నీ వేలం వేయగా కిలో 240 చొప్పున, ఉప్పుల సమ్మయ్య,ఇనుప సామగ్రి కిలోకి 26.50 అనుముల కనకయ్య లు దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒఎస్ అంజనారెడ్డి,ఎఇఒ హరిహర్నాథ్, సూపరెండెంట్ సునీల్ ,చంద్రశేఖర్ టెంపుల్ ఇన్స్పెక్టర్చెక్కిళ్ళ అశోక్,రామేశ్వర రావు శ్రీనివాస్ దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ అనూష,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల పరామర్శ

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు వెంకట్రావుపేట గ్రామాలలో ఇటీవలే మృతి చెందిన బాధిత కుటుంబాల సభ్యులను బిఆర్.ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు బుధవారం పరామర్శించారు. మల్లాపూర్ మండల నవ తెలంగాణ రిపోర్టర్ నిమిష కవి రాజేష్ తండ్రి గుండెపోటుతో మరణించగా విద్యాసాగర్ రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు, అదేవిధంగా గ్రామానికి చెందిన సుతారి శేషాద్రి మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను, వెంకట్రావు పేట గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు యాదగిరి నర్సింగారావు తల్లి ఇటీవలే మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే పరామర్శించి సానుభూతి వ్యక్తపరిచారు. ఈయన వెంట పార్టీ మన అధ్యక్షుడు తోట శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ శరత్ గౌడ్,నాయకులు న్యామత బాద్ రాజు,దశ రెడ్డి శ్రీనివాస్,గుగ్లావత్ శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి మిత్రుల ఆర్థిక సాయం

ప్రజాపక్షం/ధర్మపురి : విధి వక్రీకరించి రోడ్డుప్రమాదంలో మృత్యువాత పడ్డ మిత్రుడు తోగిటి వాసు (32) కుటుంబానికి అండగా నిలుస్తూ అతని కాలేజీ మిత్రులు రూ.45 వేలు ఆర్థికసాయంగా అందించి ఔదార్యాన్ని చాటారు.ధర్మపురి పట్టణానికి చెందిన తోగిటి వాసు తండ్రి కొన్నేళ్ల క్రితమే రోడ్డుప్రమాద రూపంలో మృత్యువాత పడగా చిన్నవయసునుండే కుటుంబభారాన్ని మోస్తూ స్వర్ణకారు షాపులో కార్మికుడిగా పనిచేస్తున్న వాసు సైతం ఈనెల 10న రాత్రి ట్రాక్టర్ ఢీకొనడంతో దుర్మరణం పాలయ్యాడు. మృతుడికి తల్లి వరలక్ష్మి ఇద్దరు అక్కలు న్నారు.బుధవారం జరిగిన వాసు పెద్దకర్మకు వారంతా హాజరై అ తని తల్లి,సోదరీమణులను ఓదార్చి సమకూర్చుకున్న డబ్బును వారికి అందించి బాసటగా నిలిచారు. ఈ కార్యక్రమంలో గడప గణేష్, ప్రశాంత్, అనిల్ కుమార్, రంజిత్, గంగారాజన్, వినోద్ కుమార్, మహేష్, వెంకటేష్,బుర్ర మహేష్, వినోద్, అనిల్ ఉన్నారు.

## ఉరివేసుకొని యువతి ఆత్మహత్య

ప్రజాపక్షం/ధర్మపురి : ధర్మపురి మండలంలోని బోదరి నక్కల చెరువు గూడెం గ్రామానికి చెందిన మారినేని రమ్య (21) మానసిక సమస్యలతో బాధపడుతూ బుధవారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ధర్మపురి ఎస్సై గురుక మహేష్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి.బోదరి నక్కల చెరువు గూడెంకు చెందిన మారినేని లచ్చన్నకు ముగ్గురు కూతుళ్లుండగా రెండో కూతురైన రమ్య ఇంటర్మీడియట్ చదువుతూ మధ్యలోనే ఆపేసి స్థానిక గ్రామపంచాయతీ లో కొంత కాలం పనిచేసి 6నెలల క్రితం పనిమానేసింది.అప్పటి నుండి ఎవరితోనూ మాట్లాడక మౌనంగా వుంటోంది. కాగా బుధవారం ఉదయం ఇంట్లో ఎవరూలేని సమయంలో తమ గుడిసె వద్ద ఉన్న చెట్టుకి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది.కొన్నినెలలుగా మానసికంగా బాధపడుతూ జీవితంపై విరక్తితో ఉరివేసుకొని మృతి చెందినట్లు తండ్రి లచ్చయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు, ఎస్సై మహేష్ తెలిపారు.

## సమస్యల రహిత పట్టణంగా ధర్మపురి

ప్రజాపక్షం/ధర్మపురి : ధర్మపురి క్షేత్రాన్ని సమస్యల రహిత పట్టణంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి అన్నారు.ధర్మపురి పురపాలక సంఘం పరిధిలోని 7వ వార్డులో బుధవారం నూతన సీసీ రోడ్డు పనులను స్థానిక ప్రజాప్రతి నిధులతో కలిసి ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లాడుతూ ధర్మపురి పట్టణాన్ని అన్ని రంగాలలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దే క్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వార్డులో దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న సీసీ రోడ్డు,మురుగుకాల్వల నిర్మాణ పనులు ప్రారంభం కావడపట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఇందారపు రామయ్య,7వ వార్డు కౌన్సిలర్ విజయ్ బాబు,13,15 వార్డు కౌన్సిలర్లు చీపిరిశెట్టి రాజేష్, వొజ్జల లక్ష్మణ్, మున్సిపల్ అధికారులు సిబ్బంది,వార్డు ప్రజలు పాల్గొన్నారు

## కొనుగోలు కేంద్రాలను సందర్శించిన బిజెపి నాయకులు

ప్రజాపక్షం/మల్లాపూర్ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న వరి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలులో తీవ్రమైన జాప్యం జరగడంతో కష్టపడి పండించే అన్నదాత హరిగోశపడుతున్నాడని కానీ ప్రభుత్వం మాత్రం పట్టింపే లేనట్టు చోద్యం చూస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ అనుప్ రావు అన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కేంద్రాన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పార్టీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సందర్శించి నిలిచిపోయిన మొక్కజొన్న వరి ధాన్యం కుప్పలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మొక్కజొన్న పంట కేంద్రాలకు తరలించి నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వం మాత్రం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కొనుగోలులో జాప్యం, గన్ని సంచులు లేక అమాలి కొరతతో మొక్కజొన్న రైతులు పడుతున్న తంటాలు అన్నీ ఇన్నీ కావని రైతులను ఇబ్బందులు పెట్టిన ప్రభుత్వాలు బ్రతికి బట్ట కట్టలేవని ప్రభుత్వానికి గుర్తు చేశారు. తక్షణమే మొక్కజొన్న వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి వెనువెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని, లేనియెడల నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో రైతుల పక్షాన బిజెపి పార్టీ రోడ్డెక్కి ఉద్యమిస్తుందని హెచ్చరించారు .అంతకుముందు ఆర్డీవో నరసింహారావు తో ఫోన్లో మాట్లాడి కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న జాప్యంపై ప్రభుత్వం నిర్లక్ష్యంపై రైతులు పడుతున్న బాధలను వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు లవంగ శివ,జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, వేంపల్లి గ్రామ సర్పంచ్ గుగ్లవత్ రాజేందర్, పట్టణ అధ్యక్షుడు ముప్పరి రాజ్ కుమార్, నాయకులు భూక్యా శేఖర్, గడ్డం నర్సరెడ్డి, గజ్జి శీను కాంతాయ చారి భూమా గౌడ్ శ్రీహరి, ఎర్ర రాజు,వివిధ గ్రామాల బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## రాహుల్ గాంధీపై వ్యక్తిగత విమర్శలు తగవు

కాంగ్రెస్ నాయకుల ఫైర్-డా. బెజ్జారపు శ్రీనివాస్



ప్రజాపక్షం /మెట్‌పల్లి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు బంగారం కొనవద్దని, పెట్రోల్ వినియోగం తగ్గించాలని సూచనలు చేస్తూ తానేమో విలాసవంతమైన జీవి తం గడపడం సరైంది కాదని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ విమర్శించారు. దేశంలో కోట్లాది మంది విశ్వబ్రాహ్మణులు, బంగారు వృత్తిదారులు. కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు బంగారం వ్యాపారంపై ఆధారపడి జీవిస్తున్నాయని పేర్కొన్నారు.అలాగే సాధారణ కుటుంబంలో పుట్టి దేశం కోసం తమ ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన రాహుల్ గాంధీ ప్రజల మధ్య తిరుగుతూ వారి సమస్యలు తెలుసుకుం టూ రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు.ప్రజల కష్టాలు అర్థం చేసుకోకుండా బీజేపీ నాయకులు వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు.ప్రజల జీవితాలను మెరుగుపరిచే విధానాలపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్ష నాయకులపై విమర్శలు చేయడం ద్వారా ప్రజలను మరింత దిగజార్చే రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశ అభివృద్ధి, ప్రజల ఉపాధి, రైతుల సమస్యలు, యువత ఉద్యోగాలపై దృష్టి సారించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో అవుట్ల లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


## గ్రామాల్లో అలజడులు సృష్టించడం అవివేకం

ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ : పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో జరిగిన బోనాల జాతర వివాదంపై బహుజన సమాజ్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇరికిల రాజనర్సయ్య,పార్లమెంట్ ఇంచార్జ్ కాదాసి రవీందర్ మాట్లాడుతూ పెగడపల్లి గ్రామంలో ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునే క్రమంలో, బహుజన వర్గాల వారు బోనాలు తీయడాన్ని కొందరు అడ్డుకోవడం సరైనది కాదన్నారు.గతంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాలన్నీ ఒకే వర్గంగా కలిసికట్టుగా పండుగలు,ఉత్సవాలు జరుపుకునేవారని వారు గుర్తు చేశారు.కానీ నేడు కంప్యూటర్ యుగంలో జీవిస్తున్నప్పటికీ, మనుషుల్లో కుల,మత బేధాలు రావడానికి అగ్రవర్ణ ధోరణులు,పెత్తందారీ రాజకీయ వ్యవస్థలు,మనువాద పార్టీలే కారణమని మండిపడ్డారు.సమాజంలో ఇలాంటి వ్యత్యాసాలను పెంచి పోషిస్తూ, విచక్షణ కోల్పోయి అలజడులు సృష్టించడం కొందరి అవివేకానికి నిదర్శనమని వారు స్పష్టం చేశారు.ఇప్పటికైనా పట్టణాల్లో,గ్రామాల్లో ఉండే బీసీ,ఎస్సీ,ఎస్టీ బహుజన బిడ్డలంతా ఒకే వర్గంగా కలిసికట్టుగా పండుగలు జరుపుకోవాలని,అలాగే అంతా ఒక్కటై రాజ్యాధికారం సాధించుకోవాలని పిలుపునిచ్చారు.భవిష్యత్తులో ఇలాంటి వివక్షాపూరిత సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ అధికారులు,రాజకీయ నాయకులు తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు నర్ర గోపాల్ యాదవ్,కార్యవర్గ సభ్యులు బొంకురి రమేష్,రామగుండం ఇంచార్జ్ జింక ఉదయ్,పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య,పట్టణ అధ్యక్షురాలు రామిల్ల శారద తదితరులు పాల్గొన్నారు.



## కూనారం పరిశోధన కేంద్రంలో మే 23 నుండి విత్తన వారోత్సవాలు

జిల్లా సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బి. సతీష్ చంద్ర



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న విత్తన మేళాలో భాగంగా, కూనారం వ్య వసాయ పరిశోధన కేంద్రంలో ఈ నెల 23 నుండి 30 వర కు విత్తన వారోత్సవాలను నిర్వహించనున్నట్లు కూనారం పరిశోధన కేంద్రం కె సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బి. సతీష్ చంద్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.కూనార్ం పరిశోధన కేంద్రంలో అభివృద్ధి చేసిన అత్యుత్తమ రకం కూనారం సన్నాలు కె.ఎన్.ఎమ్ 1638 పౌండేషన్ విత్తనం సుమారు 250 క్వింటాళ్లు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని,10 కిలోల విత్తన సంచి ధర రూ. 750 గా ఉందని, ఈ రకం విత్తనం కొనుగోలు చేయడానికి ఆసక్తి కలిగిన రైతులు ఈ నెల 22వ తేదీ నుండి అడ్వాన్స్ బుకింగ్ చేసుకునే సౌకర్యం కల్పిస్తున్నామని, పరిమిత పరిమాణంలో విత్తనాలు అందుబాటులో ఉన్నందున, ప్రాంతీయ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విత్తన బు కింగ్ ఇతర పూర్తి వివరాల కోసం 8333818202 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చని డాక్టర్ బి. సతీష్ చంద్ర ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## హనుమాన్ దేవాలయ కమిటీ నియామకం

ప్రజాపక్షం/రాయికల్ : రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో నూతన హనుమాన్ దేవాలయ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా బద్దం మహేందర్ రెడ్డి,ఉపాధ్యాక్షులు తమ్మటి నరేష్, ప్రధాన కార్యదర్శి సామల్ల మహేష్ కోశాధికారి జవ్వాజీ నర్సయ్య,సంయుక్త కార్యదర్శి పాలెపు దశ కుమార్, సలహాదారులుగా కొల్లూరి వేణు, కొడిమ్యాల లింగమూర్తి, దండ వేణి గంగారాజం,కంటే నాగభూషణ్,నేతుల సోమయ్య, బొమ్మన ముత్తయ్య ,గుండా ఆనంద్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరితో కలిసిమెలిసి దేవాలయ అభివృద్ధికి మా వంతు కృషి చేస్తామని, ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, జిల్లా ఆత్మ చైర్మన్ గంగారెడ్డి,ఉపసర్పంచ్ సాయి రెడ్డి,గ్రామ నాయకులు, వార్డు సభ్యులు,గ్రామ సేవా సమితి కార్యవర్గ సభ్యులు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన రమేష్

ప్రజాపక్షం /మెట్‌పల్లి: మెట్‌పల్లి పట్టణానికి చెందిన అన్నపూర్ణ అనే మహిళకు అత్యవసరంగా రక్తం అవసరమని వైద్యులు సూచించడంతో కుటుంబ సభ్యులు ఆనంతుల రమేష్‌ను సంప్రదించారు. విషయం తెలుసుకున్న వెంటనే రమేష్ రక్తదానం చేయడానికి అంగీకరించి మానవత్వాన్ని చాటుకున్నారు.అత్యవసర సమయంలో రక్తదానం చేసి మహిళ ప్రాణ రక్షణకు సహకరించిన రమేష్‌ను కుటుంబ సభ్యులతో పాటు స్నేహాలయా ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోట కిరణ్,తదితరులు అభినందించారు.

## పెన్షన్ లబ్ధిదారుల లైవ్ అథెంటికేషన్ పరిశీలన

ప్రజాపక్షం /మెట్‌పల్లి : తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు పెన్షన్ లబ్ధిదారుల లైవ్ ఆథెంటికేషన్ కార్యక్రమం మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో కొనసాగుతోంది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్, 13వ వార్డు కౌన్సిలర్ అజయ్ గుడికందుల కలిసి రేగుంట ప్రాంతంలో నిర్వహిస్తున్న చేయూత పెన్షన్ లైవ్ ఆథెంటికేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఇంకా ఆథెంటికేషన్ చేయించుకోని లబ్ధిదారులు సంబంధిత వార్డు కార్యాలయాలను సంప్రదించి త్వరగా ప్రక్రియ పూర్తి చేసుకోవాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఎం. ప్రగతి,వార్డు అధికారులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కళానగర్‌లో నూతన కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాపక్షం /మెట్‌పల్లి : మెట్‌పల్లి పట్టణంలోని 10వ వార్డు కళానగర్ పరిధిలో ప్రజలకు ఇబ్బందికరంగా, ప్రమాదకరంగా మారిన పాత కల్వర్టును తొలగించి ఆ స్థానంలో నూతన కల్వర్టు నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ బుధవారం భూమిపూజ నిర్వహించారు.అనంతరం మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, చాలా కాలంగా శిథిలావస్థకు చేరిన ఈ కల్వర్టు ప్రమాదాలకు నిలయంగా మారడంతో వార్డు ప్రజల భద్రత దృష్ట్యా మున్సిపల్ పాలకవర్గం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి నూతన నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ నునుగొండ నరేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది ,వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహణ

ప్రజాపక్షం /మెట్‌పల్లి : 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆసుపత్రి పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను మున్సిపల్ సిబ్బంది ట్రాక్టర్ సాయంతో తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, వార్డు కౌన్సిలర్ నునుగొండ నరేష్, కౌన్సిలర్ కాజా అజీముద్దీన్. డా. అమరేశ్వర్, మున్సిపల్. ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలకు పరిశుభ్రమైన అందించడమే లక్ష్యంగా ఈ ప్రగతి ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలిపారు.

## ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్


### నాలుగు బైకులు స్వాధీనం



**ప్రజాపక్షం / మందమర్రి :** మందమర్రి పట్టణంలో వరుస ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసి నిందితుడి నుంచి సుమారు లక్ష రూపాయల విలువైన నాలుగు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు మందమర్రి సిఐ రమేష్ వెల్లడించారు. బుధవారం మందమర్రి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ మాట్లాడుతూ శాంతినగర్‌కు చెందిన గటాడి లక్ష్మీనారాయణ ఒక పెట్రోల్ పంపులో పని చేస్తూ, సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో దొంగతనాలకు అలవాటు పడ్డాడు. పట్టణంలో నిర్లక్ష్యంగా పార్క్ చేసిన బైక్‌లను లక్ష్యంగా చేసుకుని, మాస్టర్ కీ సాయంతో దొంగిలించి పరారయ్యేవాడని అన్నారు. బాధితుల ఫిర్యాదుతో కేసులు నమోదు చేసి నిఘా పెంచామని, ఈ క్రమంలో బుధవారం తనిఖీలు చేస్తుండగా లక్ష్మీనారాయణ అనుమానాస్పదంగా కనిపిస్తుండటంతో పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకోగా, నిందితుడి నుంచి నాలుగు బైకులను రికవరీ చేశామని తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. వాహనదారులు తమ వాహనాలను సురక్షిత ప్రదేశాలలో లేదా సీసీ కెమెరాల నిఘా ఉన్న చోట పార్క్ చేయాలని, అదనపు లాకులు (డబుల్ లాక్) వేసుకోవడం ద్వారా దొంగతనాలను అరికట్టవచ్చని ప్రజలకు సూచించారు. కేసును ఛేదించిన ఎస్ఐ నరేష్, సిబ్బంది రాకేష్, మహేష్, చైతన్యలను సిఐ అభినందించారు.

## సింగరేణిలో పారదర్శకంగా వెబ్ కౌన్సెలింగ్

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్:** సింగరేణి సంస్థలో సీనియర్ చార్జెంట్ (ఎలక్ట్రికల్), ఫోర్‌మెన్ ఇన్ ఛార్జ్ (ఎలక్ట్రికల్) అంతర్ ఏరియా బదిలీలు, నూతనంగా ఎంపికైన చార్జెంట్ (ఎలక్ట్రికల్) టి అండ్ ఎస్ గ్రేడ్‌బి పోస్టింగ్‌ల కోసం నిర్వహించిన వెబ్ కౌన్సెలింగ్ ప్రక్రియ పారదర్శకంగా సాగింది. బుధవారం శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సంస్థ వ్యాప్తంగా ఖాళీల భర్తీ, బదిలీల కోసం ఈ కౌన్సెలింగ్ నిర్వహించారు. శ్రీరాంపూర్ ఏరియా నుంచి ఏడుగురు, మందమర్రి ఏరియా నుంచి ఐదుగురు, బెల్లంపల్లి ఏరియా నుంచి ఒకరు చొప్పున మొత్తం 13 మందికి కౌన్సెలింగ్ ఏర్పాటు చేయగా 12 మంది హాజరయ్యారు. అభ్యర్థులు పూర్తిగా తమ సొంత నిర్ణయాలతో ఆప్షన్లను ఎంపిక చేసుకున్నారు. హాజరైన 12 మందిలో ఐదుగురు తమకు అనుకూలమైన ఏరియాల్లో పోస్టింగ్‌లను ఎంచుకున్నారు. ఈ వెబ్ కౌన్సెలింగ్ కార్యక్రమం శ్రీరాంపూర్ ఏరియా ఎస్ఓ టూ జీఎం ఎన్. సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ ఎస్. అనిల్ కుమార్, సీనియర్ పీఓ మురళి, ఐఈడీ ఇంజనీర్ సంగీత, సీనియర్ అసిస్టెంట్ నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.



## పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి

**ప్రజాపక్షం/నేరడిగొండ:** అమలు గాని హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిందని టిఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా నాయకులు మజర్ బుధవారం విలేకరుల సమావేశంలో విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జొన్న రైతులను తక్షణమే ఆదుకొని మార్కెట్లలో ఉన్న పంటను కొనుగోలు చేసి మద్దతు ధరతో పాటు ఎకరాకు 25 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్ని విదాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆడబిడ్డలకు 500కే గ్యాస్ సిలిండర్, ఆటకెక్కిందని, 1050 చెల్లించి గ్యాస్ సిలిండర్ కొనుగోలు చేస్తున్న అనేక మంది లబ్ధిదారులకు ఇప్పటికే 500 ఖాతాల్లో రావడంలేదని, రైతుబంధు రాగాలు తీస్తుందని, మూడు విడతల్లో కూడ ఇప్పటికీ రైతుబంధు అందరికి రాక ఎదురు చూస్తున్న పరిస్థితి, రైతు పండించిన పంటలను మార్కెట్లలో కొనే పరిస్థితి లేదు, రైతులకు గన్ని సంచుల కృత్రిమ కొరత సృష్టించి, ధరలలో వ్యత్యాసం మద్దతు ధర ఇవ్వకపోవడం వర్షాలకు నాని పోవడం వంటి సమస్యలు రైతులకు ఎనలేని నష్టాన్ని చేకూరుస్తున్నాయని ఏద్దేవా చేశారు. ముఖ్యమంత్రి దత్తత జిల్లాకు పేరు తప్ప ఊరు దిబ్బ అన్న చందంగా జిల్లా పరిస్థితి ఉందని నిధులను విడుదల ఊసే లేదని, వచ్చే నెల రెండున ముఖ్యమంత్రి ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు ప్రత్యేక నిధులతో రావాలని జిల్లాకు యూనివర్సిటీ, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు సీసీఐ ప్రారంభానికి జిల్లాకు ఐదు వేల కోట్ల రూపాయలతో రావాలని డిమాండ్ చేశారు.



## మిల్లు కార్మికుల దీక్షకు ఎమ్మెల్యే హరీష్ బాబు మద్దతు



**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి, గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలని సిర్పూర్ ఎంఎల్ఏ డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు డిమాండ్ చేశారు. పట్టణంలోని స్టాఫ్ గేట్ ఎదుట కార్మిక సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభమైన రిలే నిరాహార దీక్షకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లు యాజమాన్యం నిరంకుశ వైఖరిని విడనాడి కార్మికులకు కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరారు. జిల్లాకు వస్తున్న ఇంచార్జి మంత్రి, కార్మిక శాఖ మంత్రి పేపర్ మిల్లు కార్మికులకు న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వం నుంచి వంద కోట్ల రూపాయల సబ్సిడీ బిల్లులు తీసుకున్న యాజమాన్యం కార్మికులకు కనీస వసతులు కల్పించకపోవడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. స్థానిక యువతను కాదని ఇతర రాష్ట్రాల వారిని తీసుకొచ్చి నియామకాలు చేయడం బాధాకరమన్నారు. కార్మికుల ఐక్య పోరాటాలకు తన పూర్తి మద్దతు ఉంటుందని, దశలవారీగా ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ విశ్వేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ సిందం శ్రీనివాస్, నాయకులు సాయి చరణ్, మిల్లు కార్మికులు పాల్గొన్నారు.

## మందమర్రిలో 'ట్రూ నాట్' సేవలు

### డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్. అనిత

**ప్రజాపక్షం / మందమర్రి:** క్షయ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి ప్రజలకు సత్వర వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎస్. అనిత తెలిపారు. మంచిర్యాల జిల్లా మందమర్రి అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఆధునిక ట్రూ నాట్ క్షయ వ్యాధి నిర్ధారణ మిషన్‌ను మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ పరికరం ద్వారా వ్యాధిని వేగంగా, ఖచ్చితంగా నిర్ధారించి ప్రారంభ దశలోనే చికిత్స అందించవచ్చన్నారు. జిల్లాలో ఇప్పటికే ఐదు కేంద్రాల్లో ఈ మిషన్లు ఉన్నాయని, దీర్ఘకాలిక దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే తక్షణమే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తీవ్ర ఎండల దృష్ట్యా జిల్లాలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టామని, అన్ని గ్రామాల్లో ఆశా కార్యకర్తల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని , ప్రజలు ఎండల్లో తిరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధి సుదర్శన్, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, ఎంపిడిఓ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు, వైద్యాధికారులు డాక్టర్ ఇవాంజెలిన్, డాక్టర్ లక్ష్మీ ప్రసన్న, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సిహెచ్ఓలు కాకిరాల వెంకటేశ్వర్లు, నాందేవ్, శ్రీనివాస్, డిపిహెచ్ఎం పద్మ, సురేందర్, శారద, గట్టయ్య, కుమార్, వేణు, విజయ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





## నస్పూర్ పట్టణంలో ప్రశాంతంగా మెడికల్ షాపుల బంద్

### జిల్లా కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కోశాధికారి రాజేంద్రప్రసాద్

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** దేశవ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం నస్పూర్ పట్టణంలో మెడికల్ షాపుల యజమానులు ఒకరోజు బంద్ పాటించారు. ఈ సందర్భంగా జిల్లా కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కోశాధికారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఫార్మసీ రక్షణ, ప్రజా ఆరోగ్యం పరిరక్షణ కోసమే ఈ బంద్ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఆన్లైన్లో మందుల విక్రయాలను నిలిపివేయాలని, కార్పొరేట్ సంస్థలకు ఇస్తున్న భారీ డిస్కౌంట్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్ ఫార్మసీల వల్ల మందుల అమ్మకాలపై నియంత్రణ లోపిస్తుందని, దీనివల్ల నకిలీ, మత్తు కలిగించే మందులు ప్రిస్క్రిప్షన్ లేకుండా విచ్చలవిడిగా దొరికే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ మద్దతుతో, తెలంగాణ కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలో మందుల షాపులను మూసివేసి నిరసన తెలిపినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సమ్మయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.



## ఉట్నూర్‌లో జన్ భాగిదారి అభియాన్



**ప్రజాపక్షం/ ఉట్నూర్:** కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జన్ భాగిదారి అభియాన్ సబ్సే దూర్ సబ్సే పహలే కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మంద మకరంద్ కార్యాలయ ప్రాంగణంలో ఇప్ప మొక్క నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం గిరిజన ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దూర ప్రాంత గిరిజనులకు ప్రభుత్వ పథకాలను చేరవేసే లక్ష్యంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఇప్ప చెట్లను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఐటీడీఏ అధికారులు, సిబ్బంది, గిరిజనులు పాల్గొన్నారు.

## భద్రతకే కమ్యూనిటీ కాంటాక్ట్

### ఎస్పి అఖిల్ మహాజన్



**ప్రజాపక్షం/ మావల:** ప్రజల భద్రత కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ హాజన్ తెలిపారు. ఇచ్చోడ మండలం గుండాల గ్రామంలో 100 మంది సిబ్బందితో కమ్యూనిటి కాంటాక్ట్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని 65 వేల విలువైన కలప, కటింగ్ యంత్రాన్ని స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేశారు.గంజాయి, మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలన్నారు. పదే పదే నేరాలకు పాల్పడితే సస్పెక్ట్ షీట్లతో పాటు పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లలను అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంచి చదువుపై శ్రద్ధ పెట్టేలా చూడాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్వీక్ సాయి కోట్టే, డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు రమేష్, నరేష్, సైలు, పద్మ, ఆర్ఐ వెంకటి, ఎస్సైలు పాల్గొన్నారు.

## సిసి కెమెరాలకు అడ్డుగా ప్రచార ఫ్లెక్సీలు

### మందమర్రి అంబేద్కర్ చౌరస్తాలో నిఘాకు ముప్పు

**ప్రజాపక్షం / మందమర్రి :** మందమర్రి మార్కెట్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన సిసి కెమెరా నిఘా వ్యవస్థను మంచిర్యాల కాకతీయ స్కూల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన భారీ ప్రచార ఫ్లెక్సీలు పూర్తిగా మూసివేశాయి. పట్టణంలో అత్యంత రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, నేరాల పర్యవేక్షణ కోసం పోలీసులు ఈ కెమెరాలను ఏర్పాటు చేశారు. అయితే స్కూల్ ప్రారంభోత్సవానికి సంబంధించిన ఫ్లెక్సీలను కెమెరాల ముందే నిలబెట్టడంతో నిఘా వ్యవస్థ పనిచేయకుండా పోయిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చౌరస్తాలో జరిగే ప్రమాదాలు, చోరీలు, ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించేందుకు కీలకమైన ఈ కెమెరాల దృష్టి మొత్తం ఫ్లెక్సీలతో మూసుకుపోవడంతో నేర నియంత్రణ ఎలా సాధ్యమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజా ప్రదేశాల్లో భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడానికి అనుమతులు ఉన్నాయా లేదా అని చూడకుండా, పోలీస్ కెమెరాలకు అడ్డుగా పెట్టినా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సిసి కెమెరాలకు అడ్డుగా ఉన్న ఫ్లెక్సీలను వెంటనే తొలగించి నిఘా వ్యవస్థను పునరుద్ధరించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## అరుదైన శస్త్రచికిత్స, 7 కిలోల అండాశ గడ్డ తొలగింపు



**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్వప్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో వైద్యులు అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లికి చెందిన 66 సంవత్సరాల వృద్ధురాలి కడుపులో ఉన్న భారీ అండాశ గడ్డను శస్త్ర చికిత్స ద్వారా విజయవంతంగా తొలగించారు. హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శశికాంత్, ప్రముఖ సర్జన్ డాక్టర్ గిరీష్ తెలిపిన వివరాల ప్రకారం , సదరు మహిళ గత కొంత కాలంగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చింది. వైద్యులు ఆమెకు నిశితంగా పరీక్షలు నిర్వహించి, సిటీ స్కాన్ ద్వారా పరిశీలించగా కడుపులో భారీ అండాశయ గడ్డ ఉన్నట్లు గుర్తించారు. రోగి వయస్సు, ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని డాక్టర్ శశికాంత్ డాక్టర్ గిరీష్‌ల బృందం అత్యంత జాగ్రత్తగా శస్త్ర చికిత్స నిర్వహించి, దాదాపు 7 కిలోల బరువున్న అండాశయ గడ్డను సురక్షితంగా బయటకు తీశారు. ఎంతో సంక్లిష్టమైన ఈ అరుదైన శస్త్ర చికిత్సను ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అందిస్తున్న ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా స్వప్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలోనే చేయడం విశేషం ప్రస్తుం బాధితురాలు కోలుకుందని ఆమె ఆరోగ్యం పూర్తిగా స్థిరంగా ఉందని వైద్యులు పేర్కొన్నారు. కార్పోరేట్ స్థాయి అరుదైన శస్త్ర చికిత్సలను స్థానికంగానే విజయవంతంగా అందిస్తున్నందుకు రోగి కుటుంబ సభ్యులు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక భాగంగా యూత్ లీడర్షిప్ సదస్సు

**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్ గాంధీ సాంకేతిక శిక్షణ కేంద్రం ఐటిఐ లో బుధవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. యూత్ లీడర్ షిప్ సమ్మిట్ అనే అంశంపై నిర్వహించిన ఈ సదస్సులో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పలువురు అధికారులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం యువతలో నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని దేశ రాజకీయాల్లో యువత పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు. యువజన, క్రీడల శాఖ ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమ్మిట్ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ, శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి ఐటిఐ కన్వీనర్ కోటిరెడ్డి ప్రిన్సిపల్ కృష్ణ మూర్తి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె తప్పదు

ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ డాక్టర్ జనక్ ప్రసాద్




**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** సింగరేణి కార్మికుల ప్రధాన సమస్యలపై యాజమాన్యం, తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మెకు దిగుతామని ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సెక్రటరీ జనరల్, రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ హెచ్చరించారు. బుధవారం నస్పూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి మిగులు నిధులు దుర్వినియోగం కావడం వల్లే సంస్థ ఆర్థిక సంక్షోభంలో పడిందని, కొత్త గనుల ప్రారంభానికి ఇబ్బందులు ఏర్పడ్డాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎంఎండిఆర్ చట్టం కారణంగా బొగ్గు బ్లాకులు ప్రైవేటు సంస్థలకు అనుకూలంగా మారాయని విమర్శించారు. తమ సంఘం పోరాట ఫలితంగానే తొమ్మిది గనుల విస్తరణకు యాజమాన్యం ముందుకొచ్చిందని, దీని ద్వారానే మిగులు కార్మికుల సమస్యలు, మెడికల్ ఇన్వాలిడేషన్ డిపెండెంట్లకు ఉద్యోగాలు, డిస్మిస్ అయిన కార్మికుల పునర్నియామకం సాధ్యమవుతాయని పేర్కొన్నారు. మెడికల్ బోర్డు పునరుద్ధరణతో 370 మంది డిపెండెంట్లకు పోస్టింగులు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. కార్మికుల ప్రధాన డిమాండ్లయిన సొంతింటి పథకం అమలు, అలవెన్సులపై కట్ చేసిన ఆదాయపు పన్ను తిరిగి చెల్లింపు, మారుపేర్ల కేసుల పరిష్కారం, మెరుగైన క్యాడర్ స్కీం అమలు, యాక్టింగ్ కార్మికులకు పదోన్నతులు, పాత బదిలీ విధానం కొనసాగింపు వంటి అంశాలను వెంటనే పరిష్కరించాలన్నారు. జూన్ నుంచి 12వ వేజ్ బోర్డు ప్రక్రియ ప్రారంభం కానుండటంతో వేతన చర్చలు ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు, కేంద్ర నాయకులు సిహెచ్ భీమ్‌రావు, కలవేన శ్యామ్, గరిగ స్వామి, తిరుపతి రాజు, పేరం రమేష్, జీవన్ జోయల్, రవీందర్ రెడ్డి, అశోక్, శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, మల్లారెడ్డి, గోపాల్ రెడ్డి, మనోజ్, కిషన్ పాల్గొన్నారు.

## నాణ్యమైన బొగ్గు ఉత్పత్తే సింగరేణి భవిష్యత్తుకు పునాది

జిఎం ఎన్ రాధాకృష్ణ



**ప్రజాపక్షం / మందమర్రి :** సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ద ప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు మందమర్రి ఏరియాలో నిర్వహిస్తున్న మల్టీ డిపార్ట్మెంటల్ సమీక్షా సమావేశాలు ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మార్గదర్శకత్వంలో బుధవారం శాంతిఖని భూగర్భ గనిలో మూడు షిఫ్టుల ఉద్యోగులతో ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ దశాబ్దాలుగా నాణ్యమైన బొగ్గు ఉత్పత్తితో సంస్థ అభివృద్ధికి శాంతిఖని గని వెన్నెముకలా నిలిచిందన్నారు. సంక్లిష్ట భౌగోళిక పరిస్థితులను ఎదుర్కొంటూ భద్రతా ప్రమాణాలను పాటిస్తూ బొగ్గు ఉత్పత్తిని కొనసాగిస్తున్న గని కార్మికుల కృషి అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో నిర్దేశిత వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలని పిలుపునిచ్చారు. భూగర్భ గనులలో అత్యాధునిక యంత్రాల వినియోగం, ఉత్పాదకత పెంపు, వ్యయ నియంత్రణ, ఉద్యోగుల సంక్షేమం, ఆర్థిక అంశాలపై అవగాహన కల్పించారు. వినియోగదారులకు అత్యుత్తమ నాణ్యత గల బొగ్గు అందించడమే ప్రధాన లక్ష్యమని, బొగ్గు వెలికితీత సమయంలో రాయి, మట్టి కలవకుండా గని లోపలే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఓటుజిఎం జివిఎల్ ప్రసాద్, ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, ఎస్‌కె గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి, ఎజిఎం ఆర్‌విఎస్‌ఆర్‌కె ప్రసాద్, డిజిఎంలు సి.హెచ్. అశోక్, కిరణ్ కుమార్, క్వాలిటీ ఇంచార్జ్ ప్రదీప్, గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్యామ్, సంక్షేమ అధికారి రవికుమార్ పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి సేవలు అభినందనీయం

సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు భూమయ్య

**ప్రజాపక్షం / జన్నారం :** తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి మానవతా దృక్పథంతో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పలువురు కొనియాడారు. అబుదాబి విమానాశ్రయం నుంచి స్వగ్రామానికి తిరిగి వస్తూ అదృశ్యమైన తెలంగాణ కార్మికుడి ఘటనలో సమితి చూపిన చొరవ ప్రశంసలు అందుకుంది. కడం మండలంలోని కొత్త మదిపాడగ గ్రామానికి చెందిన మోకెనాపెల్లి కుమేందర్ రాజా కుమార్తె వివాహ అప్పుల నేపథ్యంలో ఉపాధి నిమిత్తం యూఏఈలోని అబుదాబికి వెళ్లారు. అనంతరం స్వగ్రామానికి తిరిగి వస్తున్న క్రమంలో విమానాశ్రయం నుంచి అదృశ్యమయ్యారు. ఆయన సమాచారం లభించకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొలాజీ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ద్వారా దుబాయ్ శాఖ అధ్యక్షులు ఎలకల రాజమౌళి గౌడ్‌కు సమాచారం చేరింది.దీనిపై సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కల్లేడ భూమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరగొండ తిరుపతి, జన్నారం మండల ప్రధాన కార్యదర్శి దుమ్మల ఎల్లయ్య చొరవ తీసుకుని కీలక సమాచారం సేకరించే చర్యలు ప్రారంభించారు. సమితి ఆదేశాల ప్రకారం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అలీమ్ బాధిత కుటుంబ సభ్యులను హైదరాబాద్‌లోని ప్రజావాణి కేంద్రానికి తీసుకెళ్లి అధికారులతో సంప్రదింపులు జరిపించారు. గల్ఫ్ కార్మికుల పరిరక్షణకు సమితి నిరంతరం కృషి చేస్తోందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజావాణి కేంద్రంలోని ఎన్నారై సెల్ ఆధ్వర్యంలో మహమ్మద్ అలీమ్‌ను ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి ఆయనను సాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రవాసీ ప్రజావాణి హెల్ప్‌డెస్క్ లైజన్ ఆఫీసర్ భార్గవి నద్దునూరి, వాలంటీర్లు మహ్మద్ బషీర్ అహ్మద్, కర్రె పద్మారాణి, భవాని శ్రీమాసారం పాల్గొన్నారు.






## లక్ష్మీ కొందరిది సరస్వతీ అందరిదీ

ఎన్‌టియు రాష్ట్ర పాధ్యక్షుడు నాంపల్లి భూషన్



**ప్రజాపక్షం / భైంసా :** లక్ష్మీ దేవి కొందరినీ వరిస్తుంది కానీ సరస్వతీ అందరిది అని ఎస్.టి.యు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాంపల్లి భూషన్ అన్నారు.భైంసా పట్టణంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదవ తరగతిలో 500మార్కులకు పైనా సాధించిన విశ్వబ్రాహ్మణ విద్యార్థిని విద్యార్థులకు సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు చెడు అలవాట్లకు పోకుండా తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి తల్లిదండ్రులతో పాటు తన గ్రామానికి అదే విశ్వ బ్రాహ్మణ జాతికి మంచి పేరు తీసుకురావాలని ఉన్నత స్థాయికి ఎదిగి జాతి గర్వించదగిలా ఉండాలని ఆయన సూచించారు..ముథోల్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో గల విశ్వబ్రాహ్మణ కుటుంబీకుల లో నుంచి 500 మార్కులకు పైనా సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శాలువాలతో ఘనంగా సన్మానించి మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బెజ్జంకి రవీంద్ర చారి జిల్లా ప్రధాన కార్యదర్శి అమ్ముల సాగర్ భైంసా పట్టణ స్వర్ణకార సంఘం విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు బంతి మురళి పండరి రంగు రవి రంగు శ్రీనివాస్ అశోకవర్ధన చారి వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

ఎమ్మార్పీస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు స్వామి మాదిగా



**ప్రజాపక్షం / బోథ్ :** ఎమ్మార్పీస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కూడల స్వామి మాదిగ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 10 శాతం జనాబా ఉన్న మాదిగలను వర్గీకరణ ద్వారా 1 శాతం ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మాదిగల్ని మోసం చేసిందన్నారు. 10 శాతం ఉన్న మాదిగలకు ఒక్క మంత్రి పదవి ఇచ్చి చేతులు దుపుకుని మరో మోసం చేసింది, ఇప్పుడు ఆదిలాబాద్ జిల్లాలో చేపట్టిన 23 మండల అధ్యక్షుల నియామకంలో ఒక్క మండలానికి కూడా మండల అధ్యక్షున్ని చేయకుండా ద్రోహం చేసింది అదే విధంగా గతంలో బిఆర్ఎస్ పార్టీ మాదిగలను ఎలా చిన్న చూపు చూసిందో ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా అదే బాటలో నడుస్తూ మాదిగ జాతికి తీరని ద్రోహం చేస్తే పబ్బం గడుపుతున్నది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి మాదిగలు భవిష్యత్తులో తగిన గుణపాటం చెప్పాలని మాదిగ జాతి ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న మాదిగ జాతి కార్యకర్తలు వెంటనే పార్టీకి రాజీనామాలు చేసి జాతి ఆత్మ గౌరవాన్ని కాపాడుకొని సమాజంలో తలెత్తుకుని తిరగాలని తెలిపారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుదాల స్వామి, జిల్లా నాయకులు కారం రవి, అన్నపాగ అశోక్, సుభాష్, అరవిందలు ఉన్నారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

న్యావాది పంద్రం శంకర్

**ప్రజాపక్షం / బోథ్ :** బుధవారం హైకోర్టు ఆఫ్ తెలంగాణ సమ్మర్ క్యాంపులను దృష్టిలో ఉంచుకొని మొబైల్ లోక్ అదాలత్ వాహనం బోథ్ కోర్టుకు రావడం జరిగింది. ఇందులో భాగంగా బోథ్ మార్కెట్లో న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులకు ముఖ్యంగా తమ పంటలను తక్కువ ధరలకు దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వ నిర్ణయించిన కనీస మద్దతు ధర గురించి తెలుసుకొని సరైన ధరకు పంటలను విక్రయించాలని అవగాహన కల్పించారు. రైతులు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే న్యాయ సహాయం పొందేందుకు లోక్ అదాలత్ , న్యాయ సేవా సంస్థలను వినియోగించుకోవాలని సూచించారు.

## కోటగిరిలో 50 శాతం సబ్సిడీపై జీలుగ విత్తనాల పంపిణీ



ప్రజాపక్షం/కోటగిరిః నిజామాబాద్, కోటగిరి సహకార సంఘం ఎత్తొండ సహకార సంఘాల పరిధిలో బుధవారం జీలుగ విత్తనాలు 30 కిలోల బస్తా రూ.4905 లకు 50 శాతం సబ్సిడీ పోను రూ.2452.50 లు రైతులు చెల్లించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ గైక్వాడ్ హన్మంతు పేర్కొన్నారు. రైతులు పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు తీసుకవచ్చిన వారికి జీలుగ విత్తనాలు అందించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి గౌస్ మాట్లాడుతూ 2.5 ఎకరానికి ఒక బస్తా (30 కిలోలు) 5 ఎకరాలకు అధికంగా 2 బస్తాలు మాత్రమే ఇవ్వబడుతాయని, అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ అనిల్ కులకర్ణి, కోటగిరి సొసైటీ చైర్మన్ సిద్ధు, సర్పంచ్ బర్ల మధు, మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్, ఏఈఓ ఆస్మ, రైతులు పాల్గొన్నారు.

## ఆర్డీఓను కలిసిన బిజెపి నాయకులు



ప్రజాపక్షం/బోధన్ః నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణ బిజెపి నాయకులు బుధవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్డీఓ విజయ కుమారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు ఆర్డిఓ కు పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్, మాజీ అధ్యక్షుడు కొలిపాక బాలరాజు, మాజీ కౌన్సిలర్ ధర్మపురి, మాజీ ఫ్లోర్ లీడర వినోద్ చిన్న, సీనియర్ నాయకులు గుంత గంగాధర్, హన్మండ్లు చారి బిజెవైఎం పట్టణ అధ్యక్షులు ఎనుగంటి గౌతం గౌడ్, పెర్క వెంకటేష్, చరణ్ చింటూ దుర్గా ప్రసాద్, కన్నె శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మండుతున్న ఎండలు భయపడుతున్న ప్రజలు

ప్రజాపక్షం/మోర్తాడ్ః నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో గత రెండు, మూడు రోజుల నుంచి ఎండలు మండుతున్నాయి. మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో 43 నుంచి 45, 46 డిగ్రీల వరకు ఎండలు దంచి కొడుతున్నాయని, దీంతో 12గంటలు అవుతుందా అంటే ప్రజలు ఇండ్ల నుంచి ఎవరు కూడా బయటకు రావడం లేదు. రైతులు 11గంటల వరకు వ్యవసాయ పనులు చూసుకొని ఇంటికి తిరిగి వస్తున్నారు. విపరీతమైన ఎండలు దంచి కొట్టడంతో రైతులు తోటలను రోజంతా పనిచేయలేకపోతున్నామని అంటున్నారు. కూరగాయలు పండించే రైతులు మాత్రం ఉదయం పది గంటల వరకు కూరగాయలకు నీటిని పారిస్తూ తిరిగి ఇంటికి వచ్చేస్తున్నారు. ఎవరి ప్రాణాలు వారు జాగ్రత్తగా చూసుకోవాలని రైతులు ఒరికొకరు తెలుపుకుంటున్నారు.ఇండ్ల నుంచి బయటికి రాకుండా ఉండి ప్రాణాలు కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు.

# మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిపై విమర్శలను తిప్పికొట్టిన కాంగ్రెస్ నాయకులు




ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ ః నిర్మల్ నియోజకవర్గ మాజీ మంత్రి ల్లోల ఇంద్రకరణ్ రెడ్డిపై ఇటీవల కొందరు ప్రజా ప్రతినిధులు, నాయకులు చేసిన భూ కబ్జా, రాజకీయ రిటైర్మెంట్ విమర్శలను స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పి.ఎ.సి.ఎస్ .చైర్మెన్లు తీవ్రంగా ఖండించారు. నిర్మల్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బన్సపల్లి పి.ఎ.సి.ఎస్. చైర్మెన్ కెవి రమణా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ, మేడారపు ప్రదీఈప్ తదితరులు మాట్లాడారు. ఈ సంధ్భంగా బన్సపల్లి పి.ఎ.సి.ఎస్. చైర్మెన్. కె.వి. రమణా రెడ్డి మాట్లాడుతూ, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి గతంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో కేవలం రైతుల సమస్యలు, దాన్యం, కొనుగోళ్ళు, నిర్మల్ రైల్వే లైన్ పురోగతి వంటి ప్రజా ఉపయోగకరమైన అంశాలపైనే మాట్లాడారని, ఎవరిని వ్యక్తిగతంగా విమర్శించలేదని స్పష్టం చేశారు. కేవలం తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే కొందరు నాయకులు ఆయనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. నిరంతరం ప్రజా సేవలో ఉంటూ నిర్మల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన నాయకుడిని విమర్శించే నైతనిక హక్కు వారికి లేదన్నారు. ప్రస్తుతం ఎం.ఎల్.ఏ. కేవలం కొబ్బరికాయలు కొట్టడానికే పరిమితమయ్యారని, క్షేత్రస్థాయిలో రైతుల ఇబ్బందులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఒకసారి దర్నా చేసి, ఆ తర్వాత కనిపించకుండా పోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము నిరంతరం క్షేత్రస్థాయిలో ఉంటూ లారీల కొరత, గన్నీ బ్యాగుల సమస్యలపై అధికారులతో మాట్లాడుతుంటే, కొందరు నాయకులు మాత్రం పోన్లలో కేవలం అధికారులను తిట్టడానికే పరిమిత్తమవుతున్నారని విమర్శించారు. కనీసం వార్డు మెంబర్‌గా కూడా గెలవలేని వారు చట్టబద్ధమైన ఏ హోదా లేని వ్యక్తులు ఇద్రకరణ్‌రెడ్డి రాజకీయ రిటైర్మెంట్ గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. నిరంతరం ప్రజల్లో ఉండే నాయకుడిని రిటైర్మెంట్ ఉండదని, ప్రజలు పూర్తి తిరస్కరించినప్పుడు ఎవరికైనా రిటైర్మెంట్ వస్తుందని, భవిష్యత్తులో ప్రసత్తు ఎమ్మెల్యేకే ఆ పిరిస్థితి వస్తుందని హెచ్చరించారు. మాజీ మంత్రిపై భూకబ్జా ఆరోపణలు చేసే వారికి దమ్ముంటే అసెంబ్లీ కమటీ వేయించి విచారణ జరిపించాలని ఎవరు తప్పు చేశారో అప్పుడు ప్రజలకే తెలుస్తుందని సవాల్ విసిరారు. మైకుల ముందు అబద్దాలు చెబితే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో వివిద మండలాల సహకార సంఘాల చైర్మెన్లు, ప్రతినిధులు, కాంగ్రెస్, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# జిఓ నెం.817 ను వెంటనే రద్దు చేయాలి



ప్రజాపక్షం/కోటగిరిః ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాల కోసం తెచ్చిన జిఓ నెం. 817 ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్రీ అండర్ డ్రగ్గిస్టు ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం దేశ వ్యాప్తంగా మెడికల్ దుకాణాలు బంద్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కోటగిరి, పోతంగల్ మండలాల మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు బర్ల సాయిలు, ప్రధాన కార్యదర్శి సీతాలే విజయ్ మాట్లాడుతూ ఆన్‌లైన్ ద్వారా మందులు విక్రయాలు చేయటం, అధికంగా డిస్కౌంట్ ఇవ్వటంతో నాసిరకమైన మందులు మార్కెట్‌లో చలామణి అవుతున్నాయని దీంతో చిన్న మెడికల్ షాపులపై తీవ్ర ప్రభావం చూపటంతో ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి 817 జిఓ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాగభూషణంగౌడ్, సాయిలు, సాయగౌడ్, నరేందర్, విఠల్, లింగరాం, గోపాల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

డిసిసి ప్రధాన కార్యదర్శి పస్క నర్సయ్య

ప్రజాపక్షం/ఆర్మూర్ః పోక్సో కేసు నిందితుడిని వెనకేసుకొస్తారా ? బీజేపీ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి వ్యాఖ్యలపై పస్క నర్సయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఓ ప్రకటన విడుదల చేస్తూ ఒక మైనర్ బాలికపై నమోదైన అత్యంత తీవ్రమైన పోక్సో కేసును, నిందితుడిని వెనకేసుకొస్తూ బీజేపీ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. చట్ట సభల్లో కూర్చునే ఒక ప్రజాప్రతినిధి, బాధితురాలికి న్యాయం చేయాల్సింది పోయి నేరాన్ని కప్పి పుచ్చేలా మాట్లాడటం దుర్మార్గం. ఆడపిల్లలపై జరిగే అఘాయిత్యాలను కూడా రాజకీయ కోణంలో చూస్తూ నిందితుడితో బాధితురాలి కుటుంబానికి 'బావామరదళ్ల బంధం' ఉందంటూ కల్లబొల్లి కథలు చెప్పడం వెనుకున్న అంతర్యమేమిటని ప్రశ్నించారు. ఇది బాధితురాలిని ఆమె కుటుంబాన్ని తీవ్రంగా అవమానించటమే కాకుండా విచారణను పక్కదారి పట్టించే కుట్రేనని ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి తక్షణమే బాధిత కుటుంబానికి తెలంగాణ మహిళ లోకానికి బేషరత్తుగా క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలని నిందితుడు బండి భగీరథ్ వెనుక ఎంతటి రాజకీయ అండదండలున్నా, చట్టం ముందు ఎవరూ చుట్టాలు కారు, పోక్సో చట్టం పరిధిలో నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందే, ఆడబిడ్డల రక్షణపై ప్రగల్భాలు పలికే బీజేపీ ఇలాంటి పోక్సో కేసు నిందితులను బహిరంగంగా వెనకేసుకొస్తున్న మీ ఎమ్మెల్యేపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో సమాధానం చెప్పాలి. మైనర్ బాలికలపై జరిగే అన్యాయాలపై కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడదు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుందని తేల్చి చెప్పారు.

# సర్ ప్రక్రియను పరిశీలించిన ఆర్డీఓ



ప్రజాపక్షం/బోధన్ః బోధన్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డీఓ విజయ కుమారి సర్(స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను బూత్‌ల వారిగా పరిశీలించారు. బుధవారం నిజామాబాద్ జిల్లా బోధన్ లో మండల బిఎల్ఓ (బూత్ లెవల్ ఆఫీసర్స్), ఆర్‌పిఓ సూపర్‌వైజర్‌ల బృందంతో ఆర్డీఓ సమావేశం నిర్వహించారు. తక్కువ పురోగతి ఉన్న ప్రదేశాలలో బిఎల్‌ఓలతో తగు కారణాలను చర్చించి, సత్వరమే వాటిని అధిగమించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ శనివారం లోపు, అన్ని బూత్‌లలో మ్యాపింగ్ ప్రక్రియను 80శాతం కి పైగా పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. బోధన్ తహసీల్దార్ విఠల్, బిఎల్‌ఓ లు, ఆర్‌పిఓ, సూపర్ వైజర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఎంఎంసి చైర్మన్‌గా బాధ్యతలు మల్లెపూల




ప్రజాపక్షం / బోథ్ ః బోథ్ మండల కేంద్రంలో బుధవారం మల్లెపూల సత్యనారాయణ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయాన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన పై నమ్మకంతో ఎ.ఎం.సి. చైర్మెన్ బాధ్యతలు అప్పగించినా ప్రజా ప్రభుత్వానికి క్లిష్ట పరిస్థితుల్లో తనతో నిలిచిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి , రేవంత్ రెడ్డికి వేం నరేందర్ రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, జూపెల్లి కృష్ణారావుకి, ప్రేం సాగర్‌రావుకి డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్‌కి, మాజీ ఎంపి సోయం బాపురావుకి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏలేటి అశ్విన్‌రెడ్డికి, బోథ్ నియోజక వర్గ ఇంచార్జి ఆడె గజేందర్‌కి సహకరించిన నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు వెన్నంటే ఉంటూ బాద్యతగా వాళ్ళకు న్యాయం చేస్తా అని తెలిపారు.

## ఆరోగ్యంతో పాటు ఆధ్యాత్మిక వైపు నడిపిస్తున్న సంస్థ



ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : ఆరోగ్యంతో పాటు ఆధ్యాత్మిక వైపు నడిపిస్తున్న సంస్థ ఆర్ట్ ఆఫ్ లివింగ్ అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. బుధవారం ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ వ్యవస్థాపకులు గురూజీ రవిశంకర్ 70వ జన్మదిన వేడుకల్లో భాగంగా రవిశంకర్ నేతృత్వంలో బెంగుళూరులో కొనసాగుతున్న బెంగుళూరు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్యాత్మిక కేంద్రంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 180 దేశాల్లో 10 వేలకు పైగా కేంద్రాలను నడిపిస్తూ ఆరోగ్యంతో పాటు ఆధ్యాత్మిక వైపు నడిపిస్తున్న సంస్త అని అన్నారు. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ వేడుకల్లో పాల్గొని ధ్యాన మందిరాన్ని ప్రారంభించారని, ఈ ధ్యాన మందిరంలో అడుగుపెట్టడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ ఆధ్యాత్మిక కేంద్రాన్ని కుటుంబ సభ్యులతో సందర్శించారు.

## మార్కెట్ కమిటీ గోదాం పరిశీలించిన తహసీల్దార్

ప్రజాపక్షం/కోటగిరిః కోటగిరిమార్కెట్ కమిటీ గోదామును బుధవారం తహసీల్దార్ గంగాధర్ పరిశీలించారు. మొక్కజొన్న నిల్వల కోసం పరిశీలించి నిల్వ చేసుకోవడానికి కోటగిరి ఉమ్మడి మండలాల పరిధిలో మొక్కజొన్న రైతులు ద్వారా కొనుగోలు చేసి వాటిని గోదాములో నిల్వ ఉంచటానికి పరిశీలించినట్లు పేర్కొన్నారు. 2000 మెట్రిక్ టన్నులు మొక్కజొన్న నిల్వ ఉంచటానికి మార్కెట్ కమిటీ చైర్మన్ గైక్వాడ్ హన్మంతు పేర్కొన్నారు. వారి వెంట నాయకులు మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ అనిల్ కులకర్ణి, సొసైటీ చైర్మన్ కూచి సిద్ధు, మాజీ ఎంపీటీసీ కొట్ట మనోహర్, పోతంగల్, ఎత్తొండ సొసైటీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## 15కేవీ ట్రాన్స్.. ఫార్మర్‌లో సమస్య

**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలం రాజాపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి 15కేవీ ట్రాన్స్ ఫార్మర్ లో ఓవర్ లోడ్ కారణంగా సమస్య తలెత్తి కరెంట్ నిలిచిపోయింది. దీంతో వెంటనే స్పందించిన సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య డీఈ, ఏఈతో మాట్లాడి కరెంట్ ను పునరుద్ధరించారు. అంతేకాకుండా గ్రామస్తులు ఇబ్బందులు పడకుండా శాశ్వత పరిష్కారం కోసం నూతన ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని వారిని కోరారు. దీంతో బుధవారం సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య ఆధ్వర్యంలో విద్యుత్ అధికారులు నూతన 25 కేవీ ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఏఈ మహేందర్ రెడ్డి, లైన్మెన్ రమేష్ జేఎల్ఎం అంజి. వార్డు సభ్యులు పుల్లెల సుజాత,శశికుమార్ పాల్గొన్నారు.

## ఎమ్మార్వోకు వినతి పత్రం

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎమ్మార్వోకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బీజేపి మండల అధ్యక్షులు రేపాక రామ చంద్ర రెడ్డి మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జరుగుతున్న ఆలస్యం, రైస్ మిల్లలో జరుగుతున్న అవకతవకల వలన రైతులు పెద్ద ఎత్తున దోపిడీకి గురవుతున్నారని, ధాన్యం కొనగోలు వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని ఎమ్మార్వోను కోరారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు దాసరి గణేష్, కృష్ణ హరి,మల్లారపు మహేష్, రంజిత్, సంజీవ రెడ్డి, యాదగిరి, కిరణ్ నాయక్, తిరుపతి, ప్రకాష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్

**ప్రజా పక్షం/ వేములవాడ:** వేములవాడ మండలం మారుపాక గ్రామంలో బుధవారం మహిళలకు కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ దోబ్బల మల్లేశం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుపాక గ్రామంలో ఆరాధ్య ఇంటిగ్రేటెడ్ ఫౌండేషన్ కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించామని ఇందులో మగ్గం వర్క్, కంప్యూటర్ కోర్స్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనర్, కుట్టు మిషన్ స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు నేర్పబడతాయని ఉత్సాహం ఉన్న మహిళలు అందరూ పేర్లు నమోదు చేసుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు మెంబర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఉదయ్ సింహ కుటుంబాన్ని పరామర్శించిన స్పీకర్, ప్రభుత్వ సలహదారు

**ప్రజాపక్షం/ఎడపల్లిః** ముఖ్యమంత్రి ఓఎస్డి రుద్ర ఉదయ్ సింహ అమ్మమ్మ కర్నే నాగమ్మ ఇటీవల పరమపదించిన నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర ప్రముఖులు పరామర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓఎస్డీ రుద్ర ఉదయ్ సింహ కుటుంబ సభ్యులను రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బుధవారం పరామర్శించారు. బోధన్ పట్టణానికి చెందిన రుద్ర ఉదయ్ సింహ అమ్మమ్మ కర్నే నాగమ్మ ఇటీవల మృతి చెందారు. ఆమె దశ దిన కర్మ కార్యక్రమాన్ని ఎడపల్లి మండల కేంద్రం శివారులోని ఒక పంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిలు అక్కడికి చేరుకొని నాగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఉదయ్ సింహ ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కష్టసమయంలో కుటుంబ సభ్యులందరూ మనోధైర్యంతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, పోలీస్ కమీషనర్ సాయి చైతన్య, రాష్ట్ర సహకార సంఘాల కార్పొరేషన్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, చేనేత సహకార సంఘం ఛైర్మన్ ఈరవత్రి అనిల్, డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి, పలువురు ఉన్నతాధికారులతో పాటు నాయకులు బిల్లా రామ్మోహన్, లింగం, మల్కా రెడ్డి, కామప్ప, బొబ్బిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొని మృతిరాలికి నివాళులర్పించారు.

## ఎమ్మెల్యే అండదండలతోనే నియోజకవర్గంలో మట్టి మాఫియా

### మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**ప్రజాపక్షం/గంగాధరః** చొప్పదండి నియోజకవర్గంలోని రామడుగు, గంగాధర, చొప్పదండి, బోయినిపల్లి మండలాల్లో నీటి వనరుల సంరక్షణ కరువైందని, నీటి పారుదల శాఖ అధికారులు చెరువుల నిర్వహణ పట్టించుకోకపోవడంతో చెరువులలో మట్టి అక్రమంగా తవుతున్నారని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. బుధవారం స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి గంగాధర మండలంలోని కురిక్యాల చెరువును ఆయన సందర్శించారు. ఈ సంధర్భంగా దనార్జనే ధ్యేయంగా మట్టి మాఫియా చెరువులను ధ్వంసం చేస్తుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని, చొప్పదండి నియోజకవర్గంలో నీటి వనరుల శాఖ, నీటి పారుదల శాఖ అధికారులు చెరువుల నిర్వహణ పట్టించుకోకపోవడంతో చెరువుల మట్టి అక్రమంగా తవ్వుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మట్టి తవ్వకాలను నియంత్రించాల్సిన ఇరిగేషన్, మైనింగ్ శాఖల అధికారులు పట్టించుకోకపోవడంతో చెరువుల రూపురేఖలు కోల్పోతున్నాయని అన్నారు. మట్టిమాఫియా ఇక్కడి స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అధికారుల అండదండలతో తవ్వకాలను యదేచ్ఛగా నిర్వహిస్తోందని ఆరోపించారు. ఇటీవలే కాంగ్రెస్ నాయకుడు అనుమతులకు మించి అధికంగా తవ్వకాలు జరుగుతున్నాయని లారీలకు అడ్డంగా పడుకున్నాడని అన్నారు. చెరువులను గుర్తించి తవ్వకాలకు ముందే ముడుపులు చెల్లించే వారికి ఒకటి, రెండు రోజుల్లోనే చెరువులను అడ్డగోలుగా తవ్వేసి ధ్వంసం చేస్తున్నారన్నారని దుయ్యబట్టారు. ప్రజలు ఫిర్యాదు చేస్తున్నా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోతుందని, నిబంధనలు నీటిపై రాతలేనా? అని ప్రశ్నించారు. ప్రకృతి సహజ సంపదను కొల్లగొడితే సహించేది లేదన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తక్షణం తరలించాలి

### తహసీల్దార్‌కు వినతి పత్రం
### అందజేసిన బిజెపి నాయకులు

**ప్రజాపక్షం/చొప్పదండిః** మండలంలోని ధాన్యం కొనుగోల కేంద్రాలలో లక్షకు పైగా నింపిన బస్తాలు, ధాన్యం పేరుకుపోయి దాదాపు 50 శాతం కేంద్రాల్లోనే ఉండిపోయిందని, ప్రభుత్వం తక్షణం స్పందించి ధాన్యాన్ని తరలించి రైతులను ఆదుకోవాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బిజెపి చొప్పదండి రూరల్, టౌన్ నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి స్థానిక తహసీల్దార్ నవీన్ కుమార్‌కు బుధవారం ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు ఇస్తున్న హామీలు కేవలం పత్రికా ప్రకటనలకే పరిమితమవుతున్నాయని , క్షేత్రస్థాయిలో ధాన్యం తరలింపుకు ఎలాంటి చర్యలు కనిపించడం లేదని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యంలో రోజుకు కనీసం 3 శాతం సైతం తరలించడం లేదన్నారు. ఇదే పరిస్థితి ఉంటే మరో నెల రోజులైనా ధాన్యం తరలింపు పూర్తి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 25 నూతన వ్యవసాయ కార్తె రోహిణి వస్తున్నందున ఆలోపే ధాన్యం పూర్తిగా తరలించాలని జిల్లా యంత్రాంగం ఆదేశించినా క్షేత్రస్థాయిలో అది ఎక్కడా అమలు కావడం లేదన్నారు. జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకోకపోవడం తో లారీ యజమానులు లారీలు పెట్టడానికి వెనుకడుగు వేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ సూచనలు మిల్లర్లు పాటించడం లేదన్నారు. మిల్లర్ల సూచనలనే ప్రభుత్వం పాటిస్తున్నట్లు కనిపిస్తోందని ఆరోపించారు. అకాల వర్షాలు పడితే రైతు నష్టపోయే ప్రమాదముందన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని బి గ్రేడ్‌లో కొంటుంటే కలెక్టర్ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. చల్ల అనూష్, విలాసాగరం అంజయ్య, బైరగోని కిట్టు, సంఘ నరేష్, కళ్లెం మనీష్ రెడ్డి , పెంచికల రమాదేవి, జొంగోని తిరుపతి గౌడ్, సంప్, కుమార్, మల్లేష్, శివకృష్ణ, శ్రీనివాస్, సమరసింహారెడ్డి, శశిధర్, తిరుపతి, అనిల్, రాజు, బైర మల్లేష్, వెంకటరమణ, శ్రీకాంత్, కొత్తూరి అశోక్, అర్ధవెల్లి శ్రీనివాస్, స్వర్గం కళ్యాణ్, భక్తుల నరేష్‌లున్నారు.

## అసాంఘిక చర్యల నియంత్రణకే కార్డెన్ సెర్చ్

### హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్

**ప్రజాపక్షం/వీణవంకః** సమాజంలో అసాంఘిక చర్యల నియంత్రణకే గ్రామాల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరుగుతుందని హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ అన్నారు. మండలంలోని కోర్కల్ గ్రామంలో బుధవారం సిపి గౌష్ ఆలం ఆదేశాల మేరకు హుజురాబాద్ టౌన్ సిఐ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సంధర్భంగా గ్రామంలోని 50 ద్విచక్ర వాహనాలు, 7 ఫోర్ వీల్, ఒక ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకుని సరైన ధృవీకరణ పత్రాలు లేని వారికి జరిమానా విధించినట్లు తెలిపారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికీ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని, వాహనాలకు ఇన్సూరెన్స్‌తో పాటు సరైన ధృవపత్రాలు ఉండాలని అన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో అపరిచితులు కనబడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వేసవి కాలంలో దొంగతనాలకు ఆస్కారం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరికాదు

### మాజీ ఉపసర్పంచ్,వార్డు సభ్యుడు దివాకర్ డిమాండ్

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామ పంచాయతీలో స్థానిక పాలకవర్గం నిబంధనలను తుంగలో తొక్కుతోందని మాజీ ఉపసర్పంచ్,ప్రస్తుత వార్డు సభ్యుడు మద్దెల దివాకర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి కలిసి వారికి అనుకూలమైన వార్డు సభ్యులను కలుపుకొని మిగతా వార్డు సభ్యులను సంప్రదించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయన ఆరోపించారు.ఇటీవల గ్రామంలో నూతన బోరును ఏర్పాటు చేసి,పాలకవర్గ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే రహస్యంగా నిధులను ఖర్చు చేశారని పేర్కొన్నారు.అలాగే గ్రామంలోని 6, 7 వార్డుల్లో వీధి దీపాలు వెలగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు స్పందించడం లేదన్నారు.గ్రామ పంచాయతీ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ సాగిస్తున్న ఈ పాలనపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి,విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని,అలాగే వీధి దీపాల సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## తాగునీటి కష్టాలు తీర్చిన సర్పంచ్



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని సీతంపల్లి గ్రామంలో కాలనీవాసుల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది.గ్రామ సర్పంచ్ ఇండ్ల కృష్ణవేణి సదానందం ఆధ్వర్యంలో కాలనీలో ఉన్న ఒక చేతి పంపునకు విద్యుత్ మోటార్‌ను ఏర్పాటు చేసి,వినూత్న పద్ధతిలో ఇంటింటికీ నీటి సరఫరాను ప్రారంభించారు.గ్రామంలో విద్యుత్ ఉన్న సమయంలో కాలనీవాసులందరికీ ఒకేసారి నీరు అందేలా ఈ ఏర్పాటు చేశారు. చేతి పంపు నుండి విద్యుత్ మోటార్ ద్వారా ఒకే ప్రధాన పైపును అనుసంధానించి,దాని ద్వారా కాలనీలోని దాదాపు 25 ఇళ్లకు నేరుగా నల్లా కనెక్షన్లను ఇచ్చారు.గతంలో నీటి కోసం ఇబ్బందులు పడిన తమకు,ఇప్పుడు నేరుగా ఇంటి వద్దకే నల్లా కనెక్షన్ ద్వారా తాగునీరు అందుతుండటంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వేసవి కాలంలో ప్రజల దాహం తీర్చడానికి ఇంతటి సమయస్ఫూర్తితో చొరవ తీసుకున్న సర్పంచ్ ఇండ్ల కృష్ణవేణి సదానందంను గ్రామ ప్రజలు,పలువురు నాయకులు అభినందిస్తున్నారు.

## జూనియర్ ఉద్యోగులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

**ప్రజాపక్షం/రామగిరి :** జూనియర్ ఉద్యోగులు సీనియర్ ఉద్యోగుల నుంచి వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలనీ రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు.సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా ఆర్జీ3 ఏరియాలోని ఓ.సి.పి1 ఉపరితల గని లోని బేస్ వర్క్ షాప్ విభాగం నందు బుధవారం మల్టీ డిపార్ట్మెంట్ సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా జి.యం మాట్లాడుతూ యంత్రాలను పూర్తి స్థాయి లో వినియోగించి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడంతో పాటు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమిష్టి కృషితో అందరం భద్రతతో విధులు నిర్వహిస్తూ లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని, సీనియర్ ఉద్యోగుల నుంచి జూనియర్ ఉద్యోగులు వృత్తి నైపుణ్యాన్ని నేర్చుకోవాలని, యంత్రాలలో ఆయిల్ లీకేజీలు కాకుండా చూడాలని, టెక్నిషియన్స్ యంత్రాలకు డాక్టర్ల లాంటి వారని, యంత్రాలకు చిన్న మరమ్మతులు ఉన్న వాటిని త్వరగా పూర్తిచేసి అందుబాటులో ఉంచాలని అన్నారు.ఈ సమావేశంలో భాగంగా సింగరేణి సాధిస్తున్నటువంటి ప్రగతి, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి చేసినటువంటి ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు. ప్రసాద్, పిట్ సెక్రెటరీలు, ఇతర అధికారులు,కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.